DATE: 22-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 46
పేజీలు - 08
వెల: రూ 5/-
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

ఆదివారం 22 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



మత్స్య సంపదలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి
కేసీఆర్ ప్రోత్సాహంతో మత్స్య సంపద పెంచేందుకు కృషి 2లో



తమిళనాడులోనూ కొత్త వేరియంట్
ప్రకటించిన ఆరోగ్యశాఖ మంత్రి 5లో




# తగ్గిన పెట్రో మంట

ధరలపై కేంద్రం దిద్దుబాటు చర్యలు

- పెట్రో, డీజిల్‌పై సుంకాల తగ్గింపు
- పెట్రోల్‌పై 8, డీజిల్‌పై 6 రూపాయలు ఎక్సైజ్ సుంకం తగ్గింపు
- సిమెంట్, స్టీల్‌పైనా సుంకాల తగ్గింపు
- పీఎం ఉజ్వల యోజన కింద రూ. 200 సబ్సిడీ
- దేశ ప్రజలే మా మొదటి ప్రాధాన్యత
- ఎక్సైజ్ సుంకం తగ్గింపుపై ప్రధాని మోడీ స్పందన

న్యూఢిల్లీ,మే21: దేశంలో నిత్యావసర వస్తువులు, సహా పెట్రోల్, డీజిల్, నిర్మాణరంగ వస్తువుల ధరలు భారీగా పెరిగిన వేళ కేంద్ర ప్రభుత్వం ఆ భారాన్ని తగ్గించే దిశగా నిర్ణయాలు తీసుకుంది. చమురు, గ్యాస్, నిర్మాణ రంగ వస్తువులపై సుంకాలు తగ్గించింది. లీటర్ పెట్రోల్‌పై 8 రూపాయలు, డీజిల్‌పై 6 రూపాయలు ఎక్సైజ్ సుంకం తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. తాజాగా తగ్గింపుతో లీటర్ పెట్రోల్‌పై రూ.9.50, డీజిల్‌పై రూ.7.. తగ్గే అవకాశం ఉంది. గత ఏడాది దీపావళి సమయంలో కూడా కేంద్రం లీటర్ పెట్రోల్‌పై 5 రూపాయలు, డీజిల్‌పై 10 రూపాయలు తగ్గించింది. పేదలుగా గుర్తింపు పొంది ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద సిలిండర్లు పొందుతున్న - మిగతా 2లో

## రాజీవ్‌కు నివాళి

- సోనియా, తదితరుల నివాళి
- హైదరాబాద్‌లో రేవంత్ తదితరుల శ్రద్ధాంజలి
- దేశంలో టెక్నాలజీకి ఆద్యుడు రాజీవ్
- వర్ధంతి సందర్భంగా భట్టి తదితరుల నివాళి
- రచ్చబండలో పాల్గొన్న భట్టి, పొన్నాల



**న్యూఢిల్లీ,మే21:**
స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళి అర్పించారు. ఢిలకలీలో రాజీవ్ సమాధి వద్ద సోనియా, ప్రియాంకలు నివాళి అర్పించారు. కాంగ్రెస్ నేతలుపలుఉ వరుకూడా హాజరై రాజీవ్‌కునివాళి అర్పించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో మల్లు భట్టివక్రమార్క,విహెచ్ తదితరులునివాళి అర్పించారు. సోమజిగూడ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ అధ్యక్షులు,ఎం.పి రేవంత్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ,- మిగతా 2లో

## 'టెట్' వాయిదా కుదరదు

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి
- టెన్త్ విద్యార్థులకు మంత్రి సబిత హితవు

**హైదరాబాద్,మే21:**
తెలంగాణలో టెట్ పరీక్ష నిర్వహించే రోజే ఆర్ఆర్‌బీ పరీక్ష ఉన్నందన.. టెట్‌ను వాయిదా వేయాలని మంత్రి కేటీఆర్‌కు ఓ అభ్యర్థి ట్విటర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. దీంతో కేటీఆర్ ఆ ట్వీట్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఫార్వర్డ్ చేశారు. ఈ నేపథ్యంలో సబిత స్పందిస్తూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో టెట్ వాయిదా కుదరదు. అన్ని అంశాలను, ఇతర పోటీ పరీక్షలను పరిగణనలోకి తీసుకున్నాకే టెట్ పరీక్షపై నిర్ణయం

- మిగతా 2లో





# సంచలనం తథ్యం

## దేశంలో సంచలనం జరగబోతోంది

- దేశంలో ప్రత్యామ్నాయ ఎజెండా అవసరం
- మోడీ నిరంకుశ విధానాలపై ఉమ్మడి పోరాటం
- అఖిలేశ్‌తో భేటీలో తాజా రాజకీయాలపై కేసీఆర్ చర్చ
- దేశంలో రాజకీయ సంచలనం తప్పదు
- ఢిల్లీలో విద్యావిధానం బాగుంది
- కేంద్ర విద్యావిధానంపై రాష్ట్రాలకు సమాచారం లేదు
- ఢిల్లీ తరహా విద్యావిధానం వస్తే ఆమోదిస్తాం
- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను కలిసిన కేసీఆర్
- కేజ్రీవాల్‌తో కలసి సర్వోదయ స్కూల్ సందర్శన
- మీడియాతో మట్లాడిన సీఎం కేసీఆర్

న్యూఢిల్లీ,మే21:
దేశంలో ప్రత్యామ్నాయ ఎజెండా రూపకల్పన దిశగా ప్రయత్నాలు ప్రారంభించిన సీఎం కేసీఆర్.. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని కేసీఆర్ నివాసంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఇరువురు నేతలు దేశంలోని తాజా పరిస్థితులపై చర్చించారు. దేశంలో మోడీ నిరంకుశ విధానాలు ఎండగట్టి ప్రజలను ఏకతాటిపికి తీసుకుని వచ్చే అంశాలపై ఇరునేతుల చర్చించారని తెలుస్తోంది. ఇప్పటికే బలమైన కేంద్రం-బలహీన రాష్ట్రాలు, బలవంతపు సంస్కరణల అమలు, నిధుల కేటాయింపులో వివక్ష వంటి అంశాలపై రాష్ట్రాల హక్కులను బలంగా ప్రశిస్తున్న కేసీఆర్ ఇవే విషయాలను అఖిలేశ్‌తో చర్చించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను గట్టిగా ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఇరువును నేతలు అభిప్రాయపడ్డారు. ప్రత్యామ్నాయ వేదికగా ఒక్కటి కాకపోతే బిజెపి ఒంటెత్తుపోకడలను నిలువరించలేమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారని తెలుస్తోంది. దేశంలో గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి నిరంకుశ విధాలను అవలంబిస్తోందని కెసిఆర్ ప్రస్తావంచారు. ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ ఎన్నికల గురించి ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.
ప్రత్యామ్నాయ కూటమి, ప్రాంతీయ పార్టీల అవసరం గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా పదిరోజుల పాటు సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా పలువురు రాజకీయ, ఆర్థిక, జాతీయ మీడియా ప్రముఖులతో కేసీఆర్ సమావేశమవనున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి చండీగఢ్‌కు వెళ్తారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉ ద్యమంలో అసువులు బాసిన సుమారు 600 రైతు కుటుంబాలను సీఎం కేసీఆర్ పరామర్శిస్తారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ చేస్తారు.దేశంలో రాజకీయంగా సంచలనం జరగబోతోందని సీఎం కేసీఆర్ జోస్యం చెప్పారు. దేశంలో కొత్త విద్యావ్యవస్థ తీరుపై కేసీఆర్ విమర్శలు సంధించారు. ఢిల్లీలో సర్వోదయ స్కూల్‌ను ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో కలిసి కేసీఆర్ సందర్శించారు. విద్యావిధానంలో ఢిల్లీ సర్కార్ తీసుకొచ్చిన మార్పులు, డిజిటల్ విధానం, నూతన - మిగతా 2లో

## కేసీఆర్‌ను దంచుడే.. వచ్చే యేడు దించుడే

- రైతులు చేయిచాచి అడుక్కునే పరిస్తితి రానీయం
- అక్కన్నపేటకు రాహుల్ గాంధీని తీసుకొస్తాం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ డిక్లరేషన్ అమలు
- జయశంకర్ గ్రామంలో రచ్చబండలో రేవంత్ రెడ్డి



హన్మకొండ,మే21: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ రైతు డిక్లరేషన్ లోని అన్ని హామీలను నెరవేరుస్తామని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం చేతకాని కేసీఆర్... రూ. 5 లక్షల బీమా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్ ను దంచుడేనని... వచ్చే ఎన్నికల్లో అధికారం నుంచి దించుడేనని పేర్కొన్నారు. తమ కార్యకర్తల జోలికొస్తే ప్రగతి భవన్ గోడులు బద్దలు కొడతామని హెచ్చరించారు.
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ పై కేసీఆర్ కక్ష కట్టారని, అందుకే ఆయన పేరు కాలగర్భంలో కలిసేలా కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. శనివారం ఆత్మకూరు మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటలో నిర్వహించిన రచ్చ బండ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దళిత వాడను సందర్శించి... సిలువేరు జానీ కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పాలనలో ప్రొఫెసర్ జయశంకర్ సొంత ఊరు అక్కంపేట నిరాదరణకు గురైందన్నారు. రాష్ట్రం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన జయశంకర్ కు కనీసం ఓ విగ్రహాన్ని కూడా కేసీఆర్ పెట్టలేదని మండిపడ్డారు. చివరకు కొండా దంపుతులే ఆయన విగ్రహాన్ని ఏర్పాటు - మిగతా 2లో

## ప్రజానాడి






## మోదీని చూసి సీఎం వణికిపోతున్నారు

- ప్రధాని వస్తున్నారని తెలిసి పారిపోయిన కేసీఆర్.!
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్

**హైదరాబాద్,మే21:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేరు వింటేనే ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గజ గజ వణికిపోతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అందుకే ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తున్నారని తెలిసినా, మొఖం చెల్లక చంద్రశేఖర్ రావు ఇతర రాష్ట్రాలకు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో చనిపోయిన రైతులకు చంద్రశేఖర్ రావు ఆర్థిక సాయం చేయడంపై తీవ్రంగా స్పందించారు. టీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో వేలాది మంది రైతులు, ఆర్టీసీ కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు సహా చివరకు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నా.. ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని బండి సంజయ్ మండి పడ్డారు. అకాల వర్షాలతో పంట నష్టపోయి వడ్ల

- మిగతా 2లో

## మోడీ హైతో ముమ్కిన్ నహీ, జీనా ముష్కిల్ హై !

- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్
- అబద్దాలకు ప్రతిరూపం ధర్మపురి అరవింద్

మోడీ హయాంలో జీడీపీ పాతాళాకి, గ్యాస్ పెట్రోల్ డీజిల్ మరియు నిత్యావసర ధరలు ఆకాశాకి : ఎమ్మెల్సీ కవిత



5లో

# తగ్గిన పెట్రో మంట

మొదటిపేజీ తరువాయి..

లబ్దిదారులకు కూడా కేంద్రం ఊరట కల్పించింది. ఈ పథకం కింద ఏడాదికి 12 సిలిండర్ల వరకు ఒక్కో దానిపై కేంద్రం రూ. 200 సబ్సిడీని ప్రకటించింది. దీని ద్వారా 9 కోట్ల మంది పథకం లబ్దిదారులకు మేలు జరగనుంది. చమురు ధరల తగ్గింపుతో ఏడాదికి లక్ష కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్లు ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గ్యాస్ రాయితీ వల్ల రూ.6100 కోట్లు ఆదాయం తగ్గనుందని వివరించారు. ధరలు పెరిగి ఇళ్ల నిర్మాణాలు భారంగా మారిన నేపథ్యంలో వాటి ధరల విషయంలో కూడా కేంద్రం ఊరట కల్పించింది. ఆయా రంగాలకు సంబంధించిన పలు వస్తువులపై కేంద్రం సుంకాలను తగ్గించింది. ఉక్కు, స్టీల్‌పై కస్టమ్స్ డ్యూటీ తగ్గించిన కేంద్ర ప్రభుత్వం, ఉక్కు ముడిపదార్థాలపై దిగుమతి సుంకంలో కోత వేసింది. ప్లాస్టిక్ ఉత్పత్తులు, ముడిపదార్థాలపై సుంకాన్ని తగ్గించింది. ధరల తగ్గింపు వివిధ రంగాలపై సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. మొత్తంగా ఇటీవల వరుసగా పెరిగిన ధరలతో సర్వత్రా విమర్శలు వస్తున్న వేళ ఇంధన ధరలపై కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. లీటర్ పెట్రోల్‌పై 8 రూపాయలు, లీటర్ డీజిల్‌పై 6 రూపాయలు తగ్గిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సుంకాన్ని తగ్గించడం ద్వారా వాహనదారులకు భారీ ఊరట లభించింది. లీటర్ పెట్రోల్ ధర రూ.9.50, లీటర్ డీజిల్‌పై 7 రూపాయలు తగ్గనుంది. వంట గ్యాస్ సిలిండర్‌పై 200 రూపాయల సబ్సిడీని 12 సిలిండర్ల వరకూ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అయితే.. ప్రధాని ఉజ్వల్ యోజన గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ఈ సబ్సిడీ వర్తిస్తుంది. దేశవ్యాప్తంగా 9 కోట్ల మందికి ఈ నిర్ణయం ద్వారా లబ్ది చేకూరనుంది. ప్లాస్టిక్ ఉత్పత్తులకు సంబంధించిన ముడి పదార్థాలపై కూడా కస్టమ్స్



డ్యూటీని తగ్గిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్టీల్‌కు సంబంధించిన కొన్ని ముడి పదార్థాలపై దిగుమతి సుంకాన్ని కూడా తగ్గిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కొన్ని స్టీల్ ఉత్పత్తులపై ఎగుమతి సుంకాన్ని ఎత్తివేస్తు న్నట్లు కూడా కేంద్ర ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సిమెంట్ లభ్యతను పెంచి ధర తగ్గించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. పెట్రో ధరల భారీ తగ్గింపుతో ఊరట ఇచ్చిన కేంద్రం.. నిర్మాణ రంగానికి గుడ్ న్యూస్ సంకేతాలు అందించింది. సిమెంట్ ధరలను భారీగా తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు శనివారం సాయంత్రం కేంద్రం ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక ప్రకటనలో తెలిపారు. సిమెంట్ లభ్యతను మెరుగుపరచడంతోపాటు మెరుగైన లాజిస్టిక్స్ ద్వారా సిమెంట్ ధరను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. అలాగే దిగుమతి ఆధారిత ఎక్కువగా ఉన్న.. ఎ÷-లాస్టిక్ ఉత్పత్తులకు ముడి పదార్థాలు మధ్యవర్తులపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మరోవైపు ఐరన్, స్టీల్‌పైనా.. సంబంధిత కొన్ని ముడి పదార్థాలపై దిగుమతి సుంకం తగ్గించినట్లు తెలిపారు. అయితే కొన్ని ఉక్కు ఉత్పత్తులపై ఎగుమతి సుంకం విధించబడుతుందని ఆమె స్పష్టం చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, వారి కోసమే తమ నిర్ణయాలుంటాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దేశంలో పెట్రో ధరల తగ్గింపు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సాయంత్రం ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాలను సులభతరం చేస్తాయని అభిప్రాయపడ్డారు. 'ప్రజలే మా మొదటి ప్రాధాన్యత. ఈ రోజు తీసుకున్న నిర్ణయాలు.. ముఖ్యంగా పెట్రో ధరల తగ్గింపు వివిధ రంగాలపై సానుకూల ప్రభావం చూపుతుంది. ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంది. ప్రజల జీవితాన్ని సులభతరం (ఈజ్ ఆఫ్ లివింగ్) చేస్తుంది' అని మోడీ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు.

# సంచలనం తథ్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యామ్నాయ కూటమి, ప్రాంతీయ పార్టీల అవసరం గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా పదిరోజుల పాటు సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా పలువురు రాజకీయ, ఆర్థిక, జాతీయ మీడియా ప్రముఖులతో కేసీఆర్ సమావేశమవనున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి చండీగఢ్‌కు వెళ్తారు. కేంద్ర ప్రభుత్వం సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఏకపక్షంగా కేంద్రం కొత్త విద్యావిధానం తెచ్చిందని తప్పుబట్టారు. కొత్త విద్యా విధానంపై రాష్ట్రాలతో కేంద్రం సంప్రదించలేదని విమర్శించారు. ఢిల్లీ తరహాలో విద్యావిధానం ఉంటే తామూ ఆమోదిస్తామని, కానీ కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని కేసీఆర్ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగంలో ఢిల్లీ విధానాలతో పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. విద్యార్థులను జాబ్ సీకర్లుగా కాకుండా జాబ్ ప్రొవైడర్లుగా మార్చుతున్నారన్నారు. ఇంత పెద్ద జనసంఖ్య ఉన్న మన దేశానికి ఇది చాలా అవసరమన్నారు. తెలంగాణలోనూ ఈ విధానం అమలు చేస్తామని చెప్పారు. ఇందు కోసం తెలంగాణ ఉపాధ్యాయులను ఢిల్లీకి పంపిస్తామని, ఢిల్లీ బోధనా విధానాలను అధ్యయం చేయాలని చెప్పామన్నారు. ఢిల్లీ బోధనా విధానాలు దేశానికి మొత్తం ఆదర్శనీయమన్నారు.

పాఠశాల పనితీరు, కాన్సెప్ట్ బాగుందని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అఖిలేష్, కేజ్రీవాల్‌తో భేటీపై ప్రస్తావించారు. ఇది రాజకీయాలు మాట్లాడే వేదిక కాదని, పవిత్రస్థలంలో ఉన్నాం కాబట్టి రాజకీయాలు మాట్లాడొద్దన్న కేసీఆర్.. ఈ సందర్భంగా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయ నేతలు కలిసినప్పుడు రాజకీయాలే మాట్లాడుతామన్నారు. దేశంలో ఒక సంచలనం జరగాల్సి ఉందని, ఆ సంచలనం జరిగి తీరుతుందని చెప్పారు. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో అందరూ చూస్తారన్నారు. అనంతరం అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి కేసీఆర్ మహమ్మద్‌పూర్ మొహల్లా క్లినిక్‌ను సందర్శించారు. అక్కడ అందిస్తున్న సేవలను అధికారులు కేసీఆర్‌కు వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పర్యటన కొనసాగుతున్నది. ఈ సందర్భంగా సర్వోదయ పాఠశాల డాక్యుమెంటరీని సీఎం కేసీఆర్ తిలకించారు. పాఠశాలలో ఉన్న వసతులు, ప్రత్యేకతలు, నిర్వహణ తీరును అధికారులు వివరించారు. అనంతరం సీఎం బృందం పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. ఢిల్లీ పర్యటనలో ఆర్థిక వేత్తలు, రాజకీయ, మీడియా రంగ ప్రముఖులతో భేటీ కానున్న కేసీఆర్.. ప్రత్యామ్నాయ ఎజెండా రూపకల్పనపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన సైనిక కుటుంబాలను కలిసి, ఆర్థిక సాయం అందించనున్నారు. అలాగే, జాతీయ రైతు ఉద్యమంలో అసువులు బాసిన రైతుల కుటుంబాలను పరామర్శించనున్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27వ తేదీనే తిరిగి ఆయన హైదరాబాద్ చేరుకుంటారు. ఆ తర్వాత 29, 30 తేదీల్లో బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు.



తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమంలో అసువులు బాసిన సుమారు 600 రైతు కుటుంబాలను సీఎం కేసీఆర్ పరామర్శిస్తారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ చేస్తారు. దేశంలో రాజకీయంగా సంచలనం జరగబోతోందని సీఎం కేసీఆర్ జోస్యం చెప్పారు. దేశంలో కొత్త విద్యావ్యవస్థ తీరుపై కేసీఆర్ విమర్శలు సంధించారు. ఢిల్లీలో సర్వోదయ స్కూల్‌ను ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో కలిసి కేసీఆర్ సందర్శించారు. విద్యావిధానంలో ఢిల్లీ సర్కార్ తీసుకొచ్చిన మార్పులు, డిజిటల్ విధానం, నూతన సంస్కరణలను కేసీఆర్ పరిశీలించారు. ఈ ప్రభుత్వ విధానం ప్రశంసనీయమని సీఎం కేసీఆర్ అన్నారు. కేసీఆర్ బృందానికి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పాఠశాలకు సంబంధించిన డాక్యుమెంటరీని కేజ్రీవాల్‌తో కలిసి కేసీఆర్ వీక్షించారు. పాఠశాలలో ఉన్న వసతులు, ప్రత్యేకతలు, నిర్వహణ తీరును అధికారులు వివరించారు. పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి సీఎంలు ఇద్దరు గ్రూప్ ఫొటో దిగారు. ఆ తర్వాత సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. కేజ్రీవాల్ ప్రభుత్వం పాఠశాలలను బాగా తీర్చిదిద్దిందని ప్రశంసించారు. కేజ్రీవాల్ తన సొంత

# రాజీవ్‌కు నివాళి

మొదటిపేజీ తరువాయి..

వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ,టి.పిసీసీ నాయకుడు రోహిన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే జిల్లాలో పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్ తదితరులు రాజీవ్‌కు నివాళి అర్పించారు. దేశంలో టెక్నాలజీ తీసుకువచ్చింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గాంధీభవన్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించారు. అలాగే కాంగ్రెస్ పిలుపు మేరకు రచ్చబండలో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా నేదునూరులో జరిగిన రచ్చబండలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో మార్పులకు శ్రీకారం చుట్టిన నేత రాజీవ్ అన్నారు. ఇంటింటికి డ్రింకింగ్ వాటర్ పథకాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎల్‌టీటీ, ఇతర భద్రతా పరమైన ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొన్న వ్యక్తి అని కొనియాడారు. హ్యూమన్ రీసోర్సెస్ మంత్రిత్వ శాఖను సృష్టించింది రాజీవ్ అని చెప్పుకొచ్చారు. జాతి సమైక్యత కోసం రాజీవ్ గాంధీ దేశం మొత్తం సద్భావన యాత్ర చేశారన్నారు. కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. రాష్ట్రాల పర్యటన కేసీఆర్ వ్యక్తి గతమని... కానీ రాష్ట్రంలో



రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నకిలీ విత్తనాలు, రుణాలు ఇతర సమస్యల పరిష్కారం చూపి..దేశంలో పర్యటన చేస్తే బాగుంటుందని హితవుపలికారు. ఇదిలావుంటే ధరణి పోర్టల్ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నా రని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాన్ని తీసేస్తామని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ రైతు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులు పండించే పంటకు మద్దతు ధర కల్పించడంతో పాటు కౌలు రైతులకు పంట రుణమాఫీ అమలు చేస్తామన్నారు. తెలంగాణలో రైతులు ధాన్యం కల్లాల వద్ద మరణిస్తుంటే.. సీఎం కేసీఆర్ మాత్రం పంజాబ్ రైతులకు ఆర్థిక సాయం చేయడానికి వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గతంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, కానీ సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో చేసిన వాగ్దానాలు ఎంత వరకు అమలయ్యామని ప్రశ్నించారు.

## 'టెట్' వాయిదా కుదరదు

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నాం" అని తెలిపారు. కాగా జూన్ 12న తెలంగాణలో టెట్ పరీక్ష జరగనుంది.పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. భయాందోళనలకు, ఒత్తిడికి లోనవకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆమె శనివారం శుభాకాంక్షలు తెలిపారు.

మే 23 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగనున్నాయి. ఈ సారి 5,09,275, మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ఈ మేరకు 2,881 కేంద్రాలను ఏర్పాటు వివరించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్షాకేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని చెప్పారు.



## మోదీని చూసి సీఎం వణికిపోతున్నారు

మొదటిపేజీ తరువాయి..

కుప్పలపై పడి రైతులు గుండె పగిలి చనిపోయారన్నారు. అలాంటి కుటుంబాలకు ఏనాడూ నయాపైసా సాయం చేయని చంద్రశేఖర్ రావు పబ్లిసిటీ కోసం ఇతర రాష్ట్రాల రైతులకు ఆర్ధిక సాయం చేస్తుండటం సిగ్గు చేటన్నారు. సీఎం తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 26న రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో పార్టీ తరపున ఘన స్వాగతం పలికేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నేతలతో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభను కనీవినీ ఎరగని రీతిలో సక్సెస్ చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలన్నారు బండి సంజయ్. ప్రజా సంగ్రామ యాత్ర, అమిత్ షా సభ విజయవంతం కావడంతో తెలంగాణ బీజేపీ కార్యకర్తల పనితీరుపై పార్టీ జాతీయ కార్యవర్గాల్లో చర్చకు వచ్చిందని, ఈ నేపథ్యంలో ఈనెల 26న ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్ వస్తున్న నేపథ్యంలో పార్టీ తరపున కనీవినీ ఎరగని రీతిలో అపూర్వ స్వాగతం పలకాలన్నారు బండి సంజయ్. అవినీతి మచ్చలేని ప్రధాని రాష్ట్రానికి వస్తున్నారని తెలిసి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గజగజ వణికిపోతున్నడని, ఆయనకు ముఖం చూపించే ధైర్యం లేక పారిపోతున్నడని, గతంలో సమతామూర్తి విగ్రహ ప్రతిష్టాపన సమయంలోనూ చంద్రశేఖర్ రావు ఇదే విధంగా తప్పించుకున్నారని మండిపడ్డారు.

అంతే కాకుండా చంద్రశేఖర్ రావు తనయుడు,మంత్రి కేటీఆర్ మాట్లాడుతున్న అసభ్య భాష, వ్యవహరిస్తున్న తీరును చూసి టీఆర్ఎస్ పనైపోయిందని జనం చర్చించుకుంటున్నారని, కేటీఆర్ సైకోలా మారిందని జనమే ఛీ కొడుతున్నారన్నారు బండి సంజయ్. చంద్రశేఖర్ రావు పబ్లిసిటీ కోసం, ప్రజల చర్చను దారి మళ్లించేందుకు ఇతర రాష్ట్రాల రైతులకు ఆర్ధిక సాయం చేస్తున్నట్లు పోజులిస్తున్నారని, కొండగట్టు బస్సు ప్రమాదంలో 60 మందికిపైగా నిరుపేదలు చనిపోతే ఏ ఒక్క కుటుంబాన్ని పలకరించలేదని బండి సంజయ్ గుర్తు చేసారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్ వస్తున్నందున ఎయిర్ పోర్టు నుండి గచ్చిబౌలి వరకు ఆయన వెళ్లే మార్గంలో కనీవినీ ఎరగని రీతిలో వేలాది మందితో అపూర్వ స్వాగతం పలకాలన్నారు బండి సంజయ్. రాజధాని యావత్తు హోర్డింగులు, ఫ్లెక్సీలతో కాషాయ మయం చేయాలని, అందుకోసం ప్రతి డివిజన్ లో సమావేశం నిర్వహించి కార్యకర్తలు, ప్రజలంతా మోదీకి స్వాగతం పలికేలా సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు, ఇంఛార్జీలు, కార్పొరేటర్లు మాట్లాడుతూ మోదీకి అపూర్వ స్వాగతం పలికేందుకు తమ తమ జిల్లాలు, డివిజన్ల నుండి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు, ప్రజలను సమీకరిస్తామన్నారు.

## కేసీఆర్‌ను దంచుడే.. వచ్చే యేడు దించుడే

మొదటిపేజీ తరువాయి..

చేశారన్నారు. అక్కంపేట గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని ప్రకటించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీని గ్రామానికి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. జనియర్ అన్నదాత చేయిచాచి అడిగే అవసరం లేకుండా చేస్తామన్నారు. రైతు చనిపోతే బీమా వర్తింపజేస్తున్న రాష్ట్రప్రభుత్వం.. పంటలు నష్టపోతే పరిహారం ఎందుకివ్వదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ దళితులు, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నిండలేదని ఆయన ఆక్షేపించారు. రైతులకు కాంగ్రెస్ భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలో గద్దెనెక్కే కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాత చేయి చాచి అడిగే



కాలేజీ, పశువుల దవాఖాన, పేదలకు ఇండ్లు కట్టించడంతో పాటు గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ నేతలు కడియం శ్రీహరి, మధుసూదన చారి అక్కంపేటను అది చేస్తాం... ఇది చేస్తాం అంటూ కాలయాపన చేశారే తప్పే చేసిందేమీ లేదన్నారు. వారిద్దరూ తడిగుడ్డతో గొంతు కోసే రకమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాత తలెత్తుకుని బతికేలా చేస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ రైతులు, దళితులు, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నిండలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అవసరం లేకుండా.. తలెత్తుకుని బతికేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కంపేట గ్రామాన్ని దత్తత తీసుకుంటానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అధికారంలోకి రాగానే అక్కంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అంతకుముందు 'రచ్చబండ' కార్యక్రమానికి హాజరైన రేవంత్‌రెడ్డికి స్థానిక నేతలు, రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఓ రైతు పూరి గుడిసెలో పార్టీ నేతలతో కలిసి భోజనం చేశారు.

## మత్స్య సంపదలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామి

### కేసీఆర్ ప్రోత్సాహంతో మత్స్య సంపద పెంచేందుకు కృషి

### పెబ్బేరులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తలసాని

వనపర్తి,మే21: మత్స్య సంపదలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మత్స్య సంపదను పెంచేందుకు కృషి చేశారన్నారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి శనివారం మంత్రి పెబ్బేరు పట్టణంలోని పీవీ నరసింహారావు ఉచితంగా చేపపిల్లల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెబ్బేరులో మత్స్య కళాశాల దేశానికి ఆదర్శవంతం అయ్యేలా తీర్చిదిద్దుతామన్నారు. 40 ఎకరాల్లో యూనివర్సిటీలో పీజీ, రీసెర్చ్ స్థాయిలను ఏర్పాటు చేయడంతో మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా చదువుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాంపస్ ఏర్పాటు చేయడం జరుగుతుందని



తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, మత్స్య కళాశాల బాలికల వసతిగృహాన్ని, చేపల చెరువు, సీసీరోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.4.55కోట్ల తో మత్స్య కళాశాలను ప్రారంభించామని, రూ.1.20కోట్లతో సీసీరోడ్లు, రూ.30లక్షలతో చేపల చెరువులను ఏర్పాటు చేసినట్లు సూచించారు. మత్స్య సంపదతో రాష్ట్రంలోని 30 లక్షల మంది మత్స్యకారులు లబ్ది పొందుతున్నారని, 23వేల చెరువులను జియో ట్యాగింగ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 2018లో ప్రారంభించిన మత్స్య కారులకు చేపల పెంపకం కార్యక్రమం నేడు గ్రామ గ్రామాన విస్తరించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలను అందజేస్తు నీరు ఉన్న ప్రతి చెరువులో చేప పిల్లలు వదిలి వాటిని మత్స్యకారులకు అప్పగించి, జీవన ఉపాధి కల్పించినట్లు ఆయన తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలోని వేలాది చెరువుల పూడికతీత కట్టుదిట్టం చేసి నీటి నిల్వలు పెంచడంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దూరదృష్టితో మత్స్యకారులు అభివృద్ధి సాధించాలని మంత్రి పేర్కొన్నారు. నేడు టన్నుల కొద్ది చేపలను ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఇది మనకు గర్వకారణమన్నారు. మత్స్య కళాశాలను అంతర్జాతీయ కళాశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. అంతర్జాతయ మార్కెట్‌లో చేపలకు మంచి డిమాండ్ ఉందని, ఆ కోవలో మత్స్యకారులకు ఆర్థికాభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దేశంలోనే మత్స్య సంపదలో ప్రథమ స్థానంలో ఉందని ఆయన వివరించారు. మత్స్య కళాశాల ఏర్పాటు చేయటం ద్వారా ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. 26వేల పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగిందని, మత్స్య కళాశాలలో మొదటి బ్యాచ్‌లో 12 మంది విద్యార్థులకు జాతీయ స్థాయిలో ర్యాంకులు రావడం జరిగిందని ఆయన సూచించారు. పీజీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం చేపల కట్ లెట్ బ్రోచర్లను మంత్రులు విడుదల చేశారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జడ్పీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, మత్స్య కళాశాల ప్రిన్సిపల్, వైస్ చాన్సెలర్ రామచంద్ర, సిబ్బంది కిషన్ కుమార్, మత్స్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్త వేరు చేయుట గూర్చి ప్రజలకు అవగాహన

**జగిత్యాల మే 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని 1 వ వార్డు లో మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ 1వ వార్డు కౌన్సిలర్ కుసరి అనిల్ తో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ తడి పొడి చెత్త వేరు చేయుట గూర్చి వార్డు ప్రజలకి అవగాహన కల్పిస్తూ రోడ్ల పై చెత్త పడేయకుండా ఇంట్లో ఉన్న తడి పొడి చెత్త బుట్టిలో వేసి మీ ఇంటి ముందుకు వచ్చిన మన మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని ప్రజలను కోరారు. అలాగే వార్డు లోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉన్న సమస్యలను వెంటనే వాటిని పరిష్కరిస్తామని వార్డు ప్రజలకి తెలియజేసారు. వారి వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే ఏళ్ళం మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్



**జగిత్యాల మే 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని 15వ వార్డులో జరుగు తున్న అభివృద్ధి పనులను శనివారం ఉదయం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ పరిశీలించారు. వార్డు లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నీ పరిశీలించి పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. అలాగే హరితహారంలో నాటిన చెట్లని సరి చేయాలని అధికారులను సూచించారు. గ్రౌండ్ లో 4 హైమాస్ లైట్లు పిల్లలు ఆడుకునేందుకు వీలుగా జారుడు బల్లలు కావాలని స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున్ చైర్ పర్సన్ ని కోరగా వెంటనే ఏర్పాటుకి చర్యలు చేపడుతామని హామీ ఇచ్చినరు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట మల్లికార్జున్ కుసరి అనిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే ఏల్లం సభ్యులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

04

## ఉగ్రవాద నిర్మూలన ప్రతిజ్ఞ చేసిన పోలీసులు

జగిత్యాల మే 21 (ప్రజామంటలు): జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం మే 21 ని పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉగ్రవాద నిర్మూలన గురించి ప్రతిజ్ఞ చేసిన జిల్లా పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది.మన దేశ సాంప్రదాయాలపై విశ్వాసంతో, అహింస మరియు సహనంతో ఉన్న భారత ప్రజలందరికీ, మన బలంతో అని రకాల తీవ్రవాద మరియు హింసలను వ్యతిరేకిస్తామని, సమాజంలో శాంతి, సామాజిక సామరస్యం గురించి అవగాహన కల్పిస్తామని మరియు మానవ విలువలకు భంగం కలిగించే సంఘ విద్రోహక శక్తులపై పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా జంగ శ్రీనివాస్



**బుగ్గారం మే 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన జంగ శ్రీనివాస్ నియామకం అయ్యారు. రైతు నాయకుడు, అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకుడైన జంగ శ్రీనివాస్ నియామకం పట్ల బుగ్గారం గ్రామస్తులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆశీస్సులతో తన నియామకానికి సహకరించిన జడ్పిటిసి బాధినేని రాజేందర్‌కు ఇతర నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రత్యేకంగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ప్రత్యేకంగా జంగ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. మండల రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## కల్యాణలక్ష్మి, షాధి ముబారక్ చెక్కులు

### పంపిణీ చేసిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ మే 21 (ప్రజామంటలు):** పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని కోహెడ, హుస్నాబాద్ అక్కన్నపేట్ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి,



షాధి ముబారక్ 37,04,292 లక్షల రూపాయలు చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మరియు ఎల్కాతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్, చిగురుమామిడి మండలాలలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 100 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 30,58,500 రూపాయల చెక్కులను మరియు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ మూడు చెక్కులకుగాను ఒక్కొక్కరికి 2లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిరుపేదలకు అండగా ఉండి వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని పేదల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు మరియు సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**మెట్ పల్లి మే 21 (ప్రజామంటలు):** మెట్ పల్లి వెంకట్ రెడ్డి గార్డెన్ లో టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సమక్షంలో ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఎమ్మెల్సీ రమణ, జెడ్పీ చైర్మన్ దావ వసంత, కోరుట్ల మున్సిపల్ చైర్మన్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్, మల్లాపూర్ ఇబ్రహీంపట్నం కోరుట్ల మెట్ పల్లి ఎంపీపీ లు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల గ్రామ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు కార్యవర్గం నియోజకవర్గ నాలుగు మండలాల ముఖ్య కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**కోరుట్ల టౌన్ మే 21 (ప్రజామంటలు):** శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత పూర్వ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 31 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి జువ్వాడి కృష్ణారావు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.... 1985 లో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ని ఏర్పాటు చేసి ఉన్నత విద్య ను అందుబాటులో కి తీసుకొచ్చారన్నారు. 1986 లో ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ పథకం ప్రారంభించి విద్యార్థుల విద్యాభ్యాసంకై కృషి చేశారు. తనదైన శైలిలో అన్ని రంగాల్లో అభివృద్ధికి విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన సంస్కరణల సృష్టికర్త అని భారతదేశాన్ని ప్రగతి బాటలో నడిపిన రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ ఎస్సి సెల్ పసుల కృష్ణప్రసాద్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మంథని గంగనర్సయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి తుపాకుల బాజన్న, పట్టణ కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకటేష్, నాయకులు నజ్జు తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌లో...**

కరీంనగర్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని గత నాలుగు దశాబ్దాల క్రితం భారత్ లోకి తీసుకొచ్చి ప్రపంచ దేశాలతో పోటీపడేలా దేశాన్ని అగ్ర భాగాన నిలిపిన ఘనత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీకే దక్కుతుందని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ లో గల మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కోమటిరెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ మరో రెండు దశాబ్దాలు రాజీవ్ గాంధీ బ్రతికి ఉంటే ప్రపంచంలో ఇండియా సూపర్ పవర్ అయ్యేదన్నారు. పొగ రహిత పొయ్యి, ఐటీ రంగం, ఇంధనం వంటి వనరులను దేశీయంగా తయారు చేసేలా అనేక ప్రణాళికలు రూపొందించి, దేశ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి పథానా నడిపించిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. అటువంటి మహోన్నతమైన జాతీయ నేతను కొందరు మే 21న మానవ బాంబు పుల దండలో అమర్చి పేల్చివేసే దుశ్చర్య చేశారన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకు రాజీవ్ గాంధీ ఈ దేశ ప్రజల గుండెల్లో సజీవంగా గుర్తు ఉంటారని చెప్పారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి జరుగుతున్న రాజీవ్ గాంధీ చౌరస్తా సుందరీకరణ పనులు నాసిరకంగా,నిర్లక్ష్యంగా చేస్తున్నారని విమర్శించారు. నగరంలో ఇతర చౌరస్తా ల మాదిరిగా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల కూడళ్లను సుందరీకరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధికారం ఎప్పటికి శాశ్వతం కాదని,ఈరోజు మీరున్నారు.రేపు తాము అధికారంలోకి వస్తాం అని గుర్తెరుగాలని మేయర్ సునీల్ రావుకు సూచించారు. ఇలా జాతీయ నేతల, మహనీయుల విగ్రహాలను రాజకీయ, కుత్ర కోణంలో చూడొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, లింగంపెల్లి బాబు, కుర్ర పోచయ్య, సత్యనారాయణ రెడ్డి, ముక్కా భాస్కర్, దేవేంద్రా, దన్నసింగ్,పొరండ్ల రమేశ్, జీడీ రమేశ్, అజ్మత్, శహింష, ఆమెర్, జీలకర్ర రమేశ్, మొసళ్ళ రాంరెడ్డి, మంద వెంకట్ రెడ్డి, మేకల నర్సయ్య, సర్వర్ ఖాన్ పాల్గొన్నారు.

**జనగామలో.....**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినంతరం రాజీవ్ గాంధీ



దేశానికి చేసి ఎన్నో సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగావు, వేమల్ల సత్యనారాయణ రెడ్డి, చెంచారపు బుచ్చి రెడ్డి, చింతకింది మల్లేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, రాందయకర్ రెడ్డి, దూడల సిద్ధయ్య, మినుకురి మహిందర్ రెడ్డి, కౌన్సిలర్ రాంచందర్, పి. హెచ్.సి.



నాయకులు సమ్మయ్య యాదవ్, బూరెల్లి సిద్దులు, మధు గౌడ్, మోర్తల ప్రభాకర్, వెంకట్ రెడ్డి, బైరగొని రఘు గౌడ్, రాజు, శ్రీను తదతరులు పాల్గొన్నారు.

**రఘునాథపల్లి మండల కేంద్రంలో........**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర భారతదేశంలో ఐటీ రంగానికి మొట్టమొదటిగా పునాదులు వేసిన స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 31వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి భూమి పూజ, చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఎం.పి.టి.సి ఉషా రవి కురుమ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి, జిల్లా ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ కదారి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి రాపోలు రామ్మూర్తి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జాతీయ ప్రతినిధి బోనాసి క్రాంతి కుమార్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాషా, , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కదారి చిన్న నాగేష్, భానోత్ హర్యా నాయక్, ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, వైస్ ఎంపీపీ బిక్కు రంగమ్మ, బస్వగాని అనిల్, మండల ఉపాధ్యక్షుడు గూగులోతు కొమురెల్లి, గూడెల్లి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ ,గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, బడితే వీరస్వామి, షాగా వెంకటనర్స్, ఆమనగంటి సిద్దయ్య, కొన్ని మల్లయ్య, ఆమనగంటి బాలకృష్ణ, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





**జగిత్యాల జిల్లా బుగ్గారంలో.....**

బుగ్గారం మండల కేంద్రంలో శనివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశ సేవలో ప్రాణాలు అర్పించిన మహనీయులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారత దేశాన్ని ఐటీ, టెలికాం, అంతరిక్ష పరిశోధనా రంగాలలో ప్రపంచంలో నేడు భారత దేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు పునాదులు వేసిన మహనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేని శంకర్, కొడిమ్యాల రాజన్న, నగునూరి వెంకన్న, యాదవ సంఘము అధ్యక్షులు పెద్దనవేని ఓదెల్, ఎరవేణి లక్ష్మన్, జక్కుల సుధాకర్, కాంతయ్య, గజ్జెల రాజు, రేంటం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లిలో.....**

మెట్ పల్లి బస్ డిపో వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గతంలో ఇక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ప్రమాదవశాత్తు పడిపోవడంతో దాన్ని మరో ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజన్ రెడ్డి,గోరు మంతుల మురళి,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్, రాజేశ్వర్ ,శంకర్,రాజ నరసయ్య, అందె మారుతి, కోటగిరి చైతన్య, దీక్షిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాగుంటేనే దేశం బాగుంటది: పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ రూరల్ మే 21 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ ప్రకటించిన "వరంగల్ రైతు డిక్లరేషన్" ప్రజల్లోకి చేరేలా టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా నగునూర్ గ్రామపంచాయితీ వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని "రచ్చబండ" కార్యక్రమాన్ని మాజీ



పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రాజీవ్ గాంధీ ఫోటోకి పూల మాలతో నివాళులు అర్పించిన అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో రైతులు మాటాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనడంలో జాప్యం చేసి తనను క్షోభ పెట్టిందని, తనకి డెబ్బై ఏళ్ళు దాటినప్పటికీ పెన్షన్ రావడం లేదని, వితంతు మహిళ తనకి మూడేళ్ళుగా వితంతు పెన్షన్ ఇవ్వడం లేదని,యాదవ మహిళ తమ కుటుంబానికి కేవలం మొదటి విడతలో మాత్రమే గొర్రెల పంపిణీ జరిగిందని తరువాత అసలు గొర్రెల పంపిణీ జరగనేలేదని ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందని తమ బాధను కాంగ్రెస్ నాయకులకు వివరించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇందిరమ్మ రాజ్యంలో రైతుల సామాన్యుల కష్టాలు తీరతాయని తెలిపారు. రాహుల్ గాంధీవరంగల్ సభలో ప్రకటించిన రైతు డిక్లరేషన్ లోని అంశాలని ప్రజలకి వివరించారు. ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీతో పాటు, అన్ని రకాల పంట ధాన్యాలకి పెంచబోయే మద్దతు ధరలని ప్రకటించారు. ధరణి పోర్టల్ రద్దు చేసి పటిష్టమైన రెవిన్యూ వ్యవస్థని ఏర్పాటు చేసి రైతుల భూములకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. రైతుల సమస్యల శాశ్వత పరిష్కారానికి అన్ని అధికారాలతో కూడిన " రైతు కమీషన్ " ఏర్పాటు చేస్తామని తెలిపారు. భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకి కూడా ఎకరాకు ఏడాదికి పదిహేనువేల రూపాయల పెట్టుబడి సాయం ఇస్తామని, ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి పన్నెండు వేల రూపాయల సాయం చేస్తామని, రైతులకి రైతు కూలీలకు భీమా పథకం తెస్తామని అలాగే పంట నష్టపోతే తక్షణ పరిహారం అందేలా పంటలకు పటిష్టమైన భీమా పథకం కల్పిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మేవారిపై పీడీ యాక్ట్ లు పెట్టి వారి ఆస్తులని జప్తు చేసి రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయిఇళ్ల రాజు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, రహమత్ ఉసేన్, శ్రావణ్ నాయక్, పులి అంజనేయులు గౌడ్, ఎండి తాజ్, మల్యాల సుజిత్ కుమార్, పెంచల లక్ష్మణరావు, బొబ్బిలి విక్టర్, నిహాల్, ముద్దసాని రంగన్న, హరీష్ గౌడ్, ఇర్ఫాన్, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.



## దళితుడి భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ మే 21 (ప్రజామంటలు):** కరీంనగర్ లోని సర్వే నంబర్ 53 లోని 11 గుంటల భూమికి హక్కుదారుడైన దళితుడు కల్లెపల్లి బాలరాజు ను వావిలాల హన్మంత్ రెడ్డి బెదిరిస్తూ ఎలాంటి పత్రాలు లేని హనుమంత్ రెడ్డి కొంతమంది వ్యక్తులు బెదిరించడాన్నికిసాన్ నగర్ యూత్ నాయకులు పులిపాక సాయి కుమార్ ఖండించారు. మంకమ్మతోట లోని కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ.... కల్లేపల్లి బాలరాజు తన వారసత్వంగా పురాతన కాలం నుండి 53 సర్వేనెంబర్ భూమికి హక్కుదారుడిగా ఉన్నాడు ఇటీవల కాలంలో హై కోర్టు కల్లెపల్లి బాలరాజుకు భూమి చెందుతుందని ఆదేశాలు కూడా ఇచ్చింది. అయినప్పటికీ హనుమంత్ రెడ్డి కొంతమంది భూ కబ్జాదారులతో బెదిరిస్తున్నారు. కల్లెపల్లి బాలరాజ్ ను బెదిరింపులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. దళితుడైన కల్లెపల్లి బాలరాజు కు భవిష్యత్తులో ఎలాంటి హాని జరిగినా పై వారే బాధ్యత వహిస్తారని తెలిపారు. పోలీస్ కమిషనర్ కల్లెపల్లి బాలరాజును బెదిరిస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఆసంపెల్లి వినయ్ సాగర్, మాతంగి సుమిత్ కుమార్ కల్వల మారుతి, తాండ్ర రాకేష్ కనకయ్య, ప్రభాకర్ ఎలగందుల కళ్యాణ్ పాల్గొన్నారు.

## అన్నానగర్‌లో ఘనంగా శ్రీ వీరాంజనేయ స్వామి మహాపూజ ఉత్సవం

**సికింద్రాబాద్ మే 21 (ప్రజామంటలు):** జైశ్రీరామ్, జైశ్రీరామ్, జయజయ రామ, జానకి రామా, బోలో భజరంగ్ బలీకి జై అంటూ అన్నానగర్ లో మారు మ్రోగింది. 41 రోజులు కఠోర దీక్షలో ఉన్న హనుమాన్ మాల ధారణ భక్తులు కంటోన్మెంట్



పరిధిలో ఉన్న అన్నానగర్ లో శనివారం నాడు పెద్ద ఎత్తున మహాపూజ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వీరాంజనేయ స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో మహా పూజ ఉత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా వైభవంగా జరిగాయి. శ్రీ వీరాంజనేయ స్వామి సేవా సంఘం లో ఉన్న సుమారు 50 మంది భక్తులు సంయుక్తంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకాలు మాలధారణ స్వాములు తనివి తీర భక్తి ప్రపత్తులతో చేశారు. పంచముఖ ఆంజనేయ భజన మండలి వారిచే హనుమాన్ చాలీసా పారాయణము, భజనలు జరిగాయి.

ఈ మహాపూజ ఉత్సవంలో ప్రముఖ బిజేపి నేతలు గంజి వంశీ, గంజి వైశాలి రెడ్డి, బి. లక్షణ్ లతో పాటు వివిధ డివిజన్ లో బిజేపి అధ్యక్షులు కనకరాజు, మహేష్, టీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు కూడా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి సేవా సంఘం ప్రతినిధులు తలారి అనిల్ గురుస్వామి, మోహన్ గురుస్వామి, నారి హరీష్ గురుస్వామి తదితరులు భారి ఏర్పాట్లు చేసి ప్రముఖులకు స్వాగతం పలికారు. తదనంతరం శాలువాలతో సన్మానించారు. అలాగే ఈ సందర్భంగా గంజి వైశాలి రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నిర్వాహకులను అభినందించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదం అందించారు.

## ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ మంజూరు కోసం వినతిపత్రం

**మెట్‌పల్లి మే 21 (ప్రజామంటలు):** మెట్ పల్లి 2వ వార్డులో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కల్వకుంట్ల సంజయ్‌కి వినతి పత్రం అందించారు. టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కల్వకుంట సంజయ్‌కి, ఐటీ మంత్రి కేటీఆర్ మంచి మిత్రులుగా ఉన్నందున ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సహకారంతో మంత్రి నుండి ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కోసం రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయించి ఇవ్వవలసిందిగా వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లోనపు భూమేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్స్ యమ రాజయ్య, లోలపు అనిల్, ఎం. గంగారం, లోలపు శంకర్, సురేష్, గణేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ఒత్తిడి "తో" విజయం

పరిక్షలు.....మనలో చాలామంది ఈ నాలుగు అక్షరాల పదం కలలో వినబడినా ఉలిక్కిపడతారు. మార్చి, ఏప్రిల్ నెలలలో ఎక్కడ రెండు కుటుంబాలు కలిసినా మాట్లాడుకునే అంశం పరీక్షలు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయ్యాయి. పదవతరగతి పరీక్షలు రేపటి నుండి మొదలౌతాయి. ఇవే కాదు, ఒకటి కాదు, రెండు కాదు, లెక్కకు మిక్కిలి పోటీ మరియు పోటీయేతర పరీక్షలు విద్యార్థుల గుండెల్లో



డా. అర్చన ఆచార్య ఏం. బి. ఏ. ఎమ్మెస్సీ
( సైకాలజీ) పిహెచ్. డి.
98493 81851

రైళ్లు పరిగెత్తిస్తున్నాయి.

అధ్యాపకులకు - ఇది విద్యార్థి సామర్థ్య పరీక్ష.
అమ్మానాన్నలకు - ఇది వారి ప్రతిష్టకు పరీక్ష.
విద్యార్థులకు - ఇది విషమ పరీక్ష.

చదవరా నాన్న, లేకపోతే మార్కులు తగ్గుతాయి - అమ్మ కోపగింపు.
చదవరా వెధవాయ్, లేకపోతే అడుక్కు తినవలసిందే - నాన్న హుంకరింపు.
చదువుకోరా బదుద్దాయి, చంద్రం అన్నయ్యలా డాక్టర్ అవ్వాలిగా - తాతయ్య అదిలింపు.
బాగా చదువు కన్నా, లేకపోతే నాన్నకు కోపమొస్తుంది - నాన్నమ్మ బుజ్జగింపు.

పరీక్షలు మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం, కానీ పరీక్షలే జీవితం కాదు. పరీక్షలకు సన్నద్ధమవటం, సక్రమంగా రాయడం మాత్రమే మన లక్ష్యాలు, ఫలితాల గురించి ఆందోళన అనవసరం. పరీక్షల ఫలితాలు జీవితంలో మనం అందుకోవాలనుకుంటున్న లక్ష్యాలను ప్రభావితం చేయలేవు. గొప్ప గొప్ప వాళ్ళు చాలామంది పరీక్షలలో సాధారణ ఫలితాలు సాధించిన వాళ్లే. పరీక్షలలో ఉత్తీర్ణత, తరగతిగది అంశాలలో మాత్రమే మీ ప్రావీణ్యతను పరీక్షిస్తుంది. నిజజీవితంలో నిలదొక్కుకోవడాకి, ఉన్నతోద్యోగం సాధించడాకి, ఇంకా చాలా విషయ పరిజ్ఞానం అవసరం. వాటిలో ప్రావీణ్యత సాధించడమే విజయ రహస్యం

ఈ రెండు నెలలు విద్యార్థి కనబడితే చాలు, వారూ వీరనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ అడిగే ప్రశ్న %% "పరీక్షలకు సిద్ధమేనా?" తల్లిదండ్రులకు వారి పిల్లలు ఫస్ట్ రావాలు కోరిక, మంచి ఉద్యోగం సంపాదించాలు, సమాజంలో తమ పరువు నిలబెట్టేలా ఉండాలు కోరిక. బంధువులలోకెల్లా పై స్థాయిలో ఉండాలు ఆశ. ఈ కోరికల చట్రంలో చిక్కిన విద్యార్థి పరిస్థితి, వలలో చిక్కిన పక్షిపిల్లలా ఉంటుంది. ఎగరగలనన్ననమ్మకం ఉంది, రెక్కల్లో ఎగిరే శక్తీ ఉంది, కానీ కాలికి చిక్కిన వల బరువు దాన్ని ఎగరనీయదు. అప్పుడు మొదలవుతుంది అనుమానం - పక్షిపిల్లకు తన శక్తి మీద, తన సామర్థ్యం మీద. అదేవిధంగా విద్యార్థికి తన సామర్థ్యం మీద అనుమానం కలిగినప్పుడు మొదలవుతుంది ఆందోళన. ఆ ఆందోళన ఫలితమే ఒత్తిడి. ఒత్తిడి, శతధా.. సహస్రధా... హాహాకారి.

### ఒత్తిడి ప్రధాన లక్షణాలు:- నిద్రలేమి

-ఉదయాన్నేద్రమేల్కన లేకపోవడం
-పరీక్షల సంసిద్ధత పై అనుమానం
-చిన్న విషయాలకు చిరాకుపడటం
-త్వరగా అలసిపోవటం
-ఆకలి మందగించటం
-అకారణమైన తలనొప్పి లేదా కడుపు నొప్పి
-మతిమరుపు
-ఆత్మన్యూనతా భావం
-గుండె వేగం హెచ్చడం
-ఒంటిపై దద్దుర్లు
-కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, చలితో కూడిన జ్వరం

మనమంతా ఏదో ఒక సందర్భంలో "ఈ పరీక్షలెవరు కుపెట్టార్రా బాబు", అనుకునే ఉంటాం. ఆ సమయంలో అలా అపించినా, పరీక్షలు మనందరికీ చాలా అవసరం. పరీక్షలు మనలోని అంతర్గత సామర్థ్యాన్ని వెలికితీసే సాధనాలు. కావున విద్యార్థులకు పరీక్షల వలన కలిగే ఒత్తిడి జయించడం నేర్పించడం ఎంతో అవసరం. వారికి దిశార్దేశం చేయడం మన ప్రథమ కర్తవ్యం.

### ఒత్తిడి చిత్తు చేసే ప్రాథమిక సూత్రాలు

- సక్రమమైన ప్రణాళిక -
-పరీక్షలకు సిద్ధమవడాకి ఒక ప్రణాళిక తయారుచేసి దాన్ని తప్పకుండా ఆచరించండి. కాస్త అటూ ఇటూ అయినా, గాభరా పడకుండా సమయం సర్దుబాటు చేయవచ్చు.
- పాఠ్యాంశాలను ఒక క్రమపద్ధతిలో విభజించండి. అన్నీ ఒకేసారి నేర్చుకోలేరు.
- ప్రాథమిక అంశాలపై పట్టు సాధించండి. పాఠ్యాంశాలను ప్రాధాన్యతా క్రమంలో చదవండి.
- మంచి అలవాట్లను నేర్చుకోండి
-సమతుల ఆహారం తీసుకోండి, ఎంత తినాలుపిస్తే అంతే తినండి, తాజాకూరలు, పండ్లు తీసుకోండి. - మసాలాలు, చిరుతిండ్లు మానండి లేదా తగ్గించండి.
-పుష్కలంగా నీరు తాగండి.
లిచలాకీగా ఉండండి - ఒత్తిడిగా ఉంటే ప్రకఅతిలో గడపండి, నడక లేదా చిన్నపాటి వ్యాయామాలు ఎంతో అవసరం.
- హాయిగా నిద్రపోండి %% ఎమిది గంటల నిద్ర




చాలా అవసరం. మధ్యలో ఒక చిన్న కునుకు తీసినా తప్పులేదు.
- మధ్యమధ్యలో చిన్న విరామాలు తీసుకోండి, మనసైన సంగీతం వినండి.
-మీ శైలి మీకు ప్రత్యేకం - నచ్చిన సమయంలో నచ్చిన విధంగా సిద్ధమవ్వండి. ఒకరి విధానం మరొకరికి సరిపడకపోవచ్చు
- వీటికి దూరంగా ఉండండి
-అవాస్తవికమైన లక్ష్యాలు - లక్ష్యాలు వాస్తవికంగా మరియు ఆచరణాత్మకంగా ఉండాలి.
-ఉత్ప్రేరకాలు %% టీ, కాఫీ అలాంటి పానీయాలకు, కఅత్రిమ ఉత్ప్రేరకాలకు దూరంగా ఉండండి. ఇవి తాత్కాలికం గా ఉత్తేజపరచినా, దీర్ఘకాలంలో నష్టాన్ని కలుగజేస్తాయి.
- వినోదాన్ని విస్మరించడం - వినోదం మన జీవితంలో ఒక భాగం, దాన్ని పూర్తిగా విస్మరించకండి. మితమైన వినోదం మనలో సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తుంది.
-ఇతరులతో పోల్చుకోవడం - మిత్రుల ప్రణాళిక మి మీరు వెనకబడినట్లు భావించకండి. మీ శైలి మీదే వారిది వారిదే. పోలిక ఓటమికి తొలిమెట్టు.
-కుటుంబంతో, మిత్రులతో మాట్లాడండి.
-తల్లితండ్రులతో, పెద్దలతో మీ ప్రణాళికను చర్చించండి, వారి అనుభవం మీకు సహాయపడుతుంది.
-మిత్రులతో కాస్త సమయం ఉల్లాసంగా గడపండి మనసు ఆహ్లాదంగా ఉంటుంది.

ఒత్తిడి మూలంగా మన మెదడులో గందరగోళమైన పరిస్థితి నెలకొంటుంది. ఒత్తిడి అధికమైతే ఆలోచనాశక్తి తగ్గుతుంది, అవగాహన సన్నగిల్లుతుంది, విషయ గ్రహణ పరిజ్ఞానం మందగిస్తుంది, తర్కం లోపిస్తుంది. వీటి మూలంగా పరీక్షలలో మన ప్రదర్శన తగ్గుతుంది, చదివింది మర్చిపోతాము, రాయాలనుకున్నది రాయలేను, అనుకున్నది చెయ్యలేము. కాబట్టి ఒత్తిడి జయించడాకి ప్రయత్నిద్దాం.
అలాగు ఒత్తిడి వందశాతం చెడ్డది కాదండోయ్. కాస్త ఒత్తిడి ఋటా అవసరమే, అందరికీ అవసరమే. మితమైన ఒత్తిడి మనం లక్ష్యంపై నుండి దఅష్టి మరల్చకుండా చేస్తుంది, మెదడులో ఏమూలో దాగున్న చిన్నచిన్న విషయాలను కూడా జ్ఞప్తికి తెస్తుంది. ఒత్తిడి మొత్తంగా తుడిచేస్తే, పరీక్షల పట్ల నిర్లక్ష్యం పెరగొచ్చు, విజయం సాధించాలన్న తపన కలగకనేపోవచ్చు, ఫలితంగా జీవితంపై మన దఅక్పథమే మారవచ్చు.

ఒత్తిడి రెండు వైపులా పదును గల కత్తి, ఓరిమితో ఒడుపుగా వాడుకోవాలి. జీవితమనే పరమపదసోపాన పటంలో జాగరూకతతో వ్యవహరించి, ఒత్తిడి, కూలదోసే కాలసర్పంలా కాక, అందలాకి చేర్చే నిచ్చెనలా మార్చి, విజయమనే స్వర్గాకి చేరాలి. పిల్లలూ... పదండి మరి, ఒత్తిడి చిత్తడి చేసి, ఒత్తిడిపై జయిద్దాం... ఒత్తిడి"తో" విజయాన్ని సాధిద్దాం.

# రచ్చబండ కార్యక్రమానికి రైతులు కరువు

పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనరా? డిజిటల్ సభ్యత్వాలకే పరిమితమా? రాజీవ్ వర్ధంతి, రచ్చబండ కార్యక్రమంలో కథలాపూర్ కాంగ్రెస్ కు చుక్కెదురు.

కాంగ్రెస్ పార్టీని నెట్టుకొస్తుంది ఆ ముఖ్య మండల నాయకులేనా!

కథలాపూర్ "కాంగ్రెస్ పై రగులుతున్న 'ప్రశ్నల మంటలు'

-వేములవాడ కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఆది ప్రత్యేక దృష్టి సారించాలి

కథలాపూర్ మే 21 (ప్రజామంటలు): ఆనాడు భారత స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి పోరాడింది కాంగ్రెస్ పార్టీ. స్వామ్యవాద, ప్రజాతంత్ర, జనాదరణ సిద్ధాంతం కల్గిన పార్టీ...కాంగ్రెస్ పార్టీ. అప్పటి రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అంటే వైఎస్సార్ నిలువెత్తు అద్దం. తెలంగాణలో కాంగ్రెస్ బలపడింది అంటే వై.ఎస్.ఆర్ కృషి వల్లే.. రావడానికి డిజిటల్ సభ్యత్వాలు, సమావేశాలు, గ్రామ కమిటీలు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి కార్యకర్తల బలం పెంచుకుంటోంది. అందులో భాగంగానే ఇటీవల వరంగల్ లో భారీ స్థాయిలో సభ నిర్వహించి తన ఉనికిని చాటి..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులను ,కార్యకర్తలను అందరినీ పట్టాలెక్కించింది. అయితే కథలాపూర్ మండలంలో మాత్రం



అలాంటి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి జనాదరణ.. ఈనాడు కోల్పోయింది. వై.ఎస్ మరణానంతరం తెలంగాణలో కాంగ్రెస్ పూర్తిగా తుంగలో తొక్కినట్లే అయింది. కానీ నేడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పగ్గాలు పట్టాక కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కట్టుదిట్టమైన సన్నాహాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జనదరణ పొందుతూ..ప్రజల్లో కార్యక్రమాలను సమావేశాలను నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కుటుంబీకులను ఏకం చేస్తుంటే.. కథలాపూర్ కాంగ్రెస్ కుటుంబీకులు మాత్రం అందుకు భిన్నంగా తయారవుతున్నారు. ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఆ..జనాదరణ కనబడడం లేదు. పేరుకు మాత్రమే డిజిటల్ సభ్యత్వాలు, కమిటీలు అన్న చందంగా తయారైంది. కథలాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో కాంగ్రెస్ దండు కరువవుతుంది. ప్రతినెలా నియోజకవర్గ ఇంచార్జి అధ్వర్యంలో తలపెట్టే సూరమ్మ ప్రాజెక్ట్ నిరసన కార్యక్రమంలో తప్ప మరేయితర కార్యక్రమాల్లో కథలాపూర్ కాంగ్రెస్ అంటే..ఆ ముఖ్య మండల నాయకులు మాత్రమే పార్టీ కార్యక్రమాల్లో దర్శనమిస్తున్నారు. కథలాపూర్ మండల కాంగ్రెస్ కుటుంబీకులను ఏకం చేసి అధికార పోరు పట్టాలెక్కియ్యడానికి మండల నాయకలు నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.

ఇందుకు ఉదాహరణ శనివారం మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాల్లో ఆ కొద్ది మందే పాల్గొనడం..దానికి తోడు భూషణ్ రావు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చ బండ కార్యక్రమంలో తొలిరోజే కాంగ్రెస్ నాయకులే తప్ప మరెవరూ లేకపోవడంతో రచ్చబండ కార్యక్రమంలో రైతులు కరువు అవ్వడంతో మండల కాంగ్రెస్ నాయకుల రచ్చండ కాస్త చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మండల నాయకులు గ్రామ కమిటీలు, వేళల్లో డిజిటల్ సభ్యత్వాలు చేశారు. కానీ పార్టీ కార్యక్రమాల్లో మాత్రం ఆ ముఖ్య నాయకులు మరి కొద్ది మంది మాత్రమే పాల్గొంటూ అధికార పార్టీతో పోరాడుతూ కాంగ్రెస్ పార్టీని నెట్టుకొస్తున్నారు. ఇదంతా చూస్తున్న మండల ప్రజలకు ఆ ముఖ్య మండల నాయకులే తప్ప మరెవరూ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు కనబడుతలేరు? అన్న ప్రశ్నలు ఇప్పుడు మండలంలో కోడై కూస్తోంది. అంటే సభ్యత్వం వరకే కార్యకర్తలు,గ్రామ కమిటీ సభ్యులు పరిమితమా? పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనరా? అన్న ప్రశ్నలు మండలంలో "మ??టలుగా రగులుతోంది". ఇదిలా ఉంటే శనివారం నాడు చందుర్తి మండలం మర్రిగడ్డలో పిసిసి ఆది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన రచ్చబండ కార్యక్రమంలో రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇదంతా చూస్తుంటే కథలాపూర్ కాంగ్రెస్ కార్యక్రమాలకు కార్యకర్తలు వస్తలేరు,కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆసక్తి చూపుతలేరన్నట్లే కనిపిస్తుందంటూ ప్రజల్లో వినిపిస్తున్న మాట. 137 సంవత్సరాలలో భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలోనే దేశంలో 47 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికైన పిసిసి ఆది ప్రత్యేక దృష్టి సారించి ఆ ముఖ్య మండల నాయకుల సమస్యలు,పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతేక దృష్టి పెట్టి కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్తేజ పరిచే విధంగా, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు తీసుకున్న కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని... కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేలా మండల స్థాయి నుండి బలపర్చాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు కోరుతున్నారు. కాగా నేడు జరిగే సూరమ్మ ప్రాజెక్ట్ నిరసన కార్యక్రమానికి ఏస్థాయిలో నాయకులు,కార్యకర్తలు పాల్గొని అధికార పార్టీకి వినబడేలా కాంగ్రెస్ నిరసన గొంతును వినిపించి విజయవంతం చేస్తారో చూడాలి!.

# మెడికల్ హబ్‌గా సూర్యాపేట జిల్లా

మంత్రి జగదీశ్వర్ రెడ్డి చొరవపై సిబ్బంది అభినందన

వసతులపై అధికారులతో సమీక్షించిన మంత్రి

సూర్యాపేట,మే21: మంత్రి జగదీశ్‌రెడ్డి చొరవతో సూర్యాపేట జిల్లా మెడికల్ హబ్‌గా మారిందని జిల్లా ప్రభుత్వ ప్రధాన దవాఖానలోని వివిధ వైద్య విభాగాల అధిపతులు కొనియాడారు. సీఎం కేసీఆర్‌తో ఉన్న చనువుతో మంత్రి జగదీశ్‌రెడ్డి మెడికల్ కళాశాలను నెలకొల్పారని, అందుకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలను



సాధించారన్నారు. అలాగే, సూర్యాపేట జిల్లా ప్రభుత్వ దవాఖానగా రూపాంతరం చెందిన ఏరియా దవాఖాన స్థానంలో నూతన భవనాన్ని మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. అదే పట్టుదలతో తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ను మంజూరు చేయించారని తెలిపారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలో శనివారం ఉదయం మంత్రి జగదీశ్‌రెడ్డి కొత్తగా మంజూరైన తెలంగాణా డయాగ్నోస్టిక్ హబ్‌కు అవసరమైన స్థల పరిశీలన నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ దవాఖాన ప్రాంగణంలో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ దండా మురళీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శారదతోపాటు అదే కళాశాలలో పనిచేస్తున్న వైద్య విభాగాధిపతులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మెడికల్ కళాశాల ప్రారంభం అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మెరుగుపడ్డ వైద్య సేవలపై చర్చ రాగా, వైద్య విభాగాధిపతులు మాట్లాడారు. మంత్రి జగదీశ్‌రెడ్డి ఎప్పటికప్పుడు తాను అప్డేట్ అవుతూ తమ వెన్నంటి ఉండి ప్రోత్సహించడం వల్లే వైద్యరంగంలో సూర్యాపేట ముందెన్నడూ లేని పురోగతి సాధించిందన్నారు. ఇక్కడ గుండెపోటుకు సంబంధించిన అత్యంత ఖరీదైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. గుండె కింది భాగంలో ఉన్న నాలుగు నాళాల్లో రక్తం గడ్డ కట్టిపోయి గుండెపోటు సంభవించిన రోగిని గంటలోపు దవాఖానకు తరలిస్తే రక్తప్రసరణ పునరుద్ధరణకు ఇక్కడ వైద్యం అందుబాటులో ఉందని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్‌టీఈఎంఐగా గుర్తించిన ఈ వ్యాధికి అత్యంత ఖరీదైన మందులు ఇక్కడ లభిస్తున్నాయన్నారు. 2021 ఆగస్టులో అందుబాటులోకి వచ్చిన ఈ మెడిసిన్‌తో ఇప్పటి వరకు 15 మంది గుండెపోటు రోగులకు ప్రయోజనం కలిగిందని వారు వివరించారు. అలాగే, హెమోఫోలియా వ్యాధిబారినపడిన వారికి సైతం వైద్యం అందించే పక్రియ సూర్యాపేట దవాఖానలో ప్రారంభమైందన్నారు. ఇప్పటి వరకు ఉస్మానియా, గాంధీ దవాఖానలకు మాత్రమే పరిమితమైన ఈ వైద్యం సూర్యాపేటలో అందుబాటులోకి తెచ్చామని వైద్య విభాగాధిపతులు చెప్పారు. విద్యుత్, నీటి రంగాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించిన సీఎం కేసీఆర్.. ప్రస్తుతం విద్య, వైద్యరంగాలను బలోపేతం చేయడంపై దృష్టిపెట్టారన్నారు. అందులో భాగమే సూర్యాపేటలో వైద్యరంగంలో సాధించిన విజయాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యులకు అందిస్తున్న ఆహారపు ధరలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారిగా రెట్టింపు చేశారని వెల్లడించారు. వైద్యరంగంలో సీఎం కేసీఆర్ తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలను అమలు పరుస్తున్న వైద్య సిబ్బందిని మంత్రి జగదీశ్‌రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సుజాత, పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ శ్రీకాంత్ భట్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హైతో ముమ్కిన్ నహీ, జీనా ముష్కిల్ హై !

కోరుట్ల/మెటుపల్లి/జగిత్యాల మే 21 (ప్రజా మంటలు) : బీజేపీ ప్రభుత్వం హామీలు ఆకాశంలో, వాటి అమలు పాతాళంలో ఉంది కానీ తెలంగాణను దేశంలో నంబర్ వన్ గా నిలిపిన పార్టీగా టీఆర్ఎస్ కార్యకర్తలు సగర్వంగా ప్రతిపక్షాలకు సమాధానం చేప్పాలు పిలుపుచ్చారు విద్యార్థులను చదివిస్తున్నాము వెల్లడించారు. 96 లక్షల విద్యార్థులకు రూ.8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చాము తెలిపారు.

ప్రతిపక్షాల మ్యాచ్ ఫిక్సింగ్

ఎంపీ అర్వింద్ అబద్ధాలకు ప్రతిరూపము కవిత విమర్శించారు. పుచేయ చేతగాదు కానీ అబద్ధాలు చెప్పుకుంటారు ఆగ్రహం వ్యక్తంచేశారు. అబద్ధం వెళ్లి అద్దంలో చూసుకుంటే అరవింద్ కుపించాడంటా అు ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో గెలిచినవాళ్లకు మర్యాద ఇవ్వాలు.. అందుకే అరవింద్‌కు మూడేండ్లు అవకాశం



ప్రధాని మోదీ హయాంలో జీడీపీ నేల మీద, నిత్యావసర ధరలు ఆకాశంలో ఉన్నాయన్న ఎమ్మెల్సీ కవిత, మోడీ హై తో ముమ్కిన్ నహీ, మోడీ హైతో ముష్కిల్ హై అంటూ మండిపడ్డారు.
వరంగల్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ డ్రామాలు, అందులో పొందుపరిచిన ఎ్ని అంశాలను వాళ్ళు పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేశారో రాహుల్ గాంధీ చెప్పాలు, కాంగ్రెసోళ్లు రైతు రచ్చబండ పేరుతో గ్రామాలకు వస్తే ప్రకఅతివనాలు, డంప్‌యార్డులు, శ్మశాన వాటికలు చూపించాలు, రోజు కోరుట్ల నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలను ఎమ్మెల్సీ కవితఈ కోరారు.
రోజు తెరాస ను విమర్శించడమే పుగా పెట్టుకొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీజేపీ ఎందుకు విమర్శించరు, పసుపు బోర్డు, ధరల పెరుగుదలపై ఎందుకు ప్రశ్నించారు అంటూ, ఇరు పార్టీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకొు డ్రామాలు అడుతున్నారు దుయ్యబట్టారు.

### వినీతి లేకుండా పథకాల అమలు

రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు పథకాలు అందుతున్నాయు చెప్పారు. అవినీతి రహితంగా సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారు తెలిపారు. ఆడబిడ్డలకు ఏ రాష్ట్రంలో లేవిధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. దళితబంధు పథకం దేశంలో ఎక్కడా లేదు వెల్లడించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలపై ప్రతి గ్రామంలో చర్చపెట్టాలు సూచించారు. దేశంలో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపిన పార్టీ టీఆర్ఎస్ అు స్పష్టం చేశారు.
తెలంగాణ తెచ్చుకున్నది యువత కోసము, 95 శాతం ఉద్యోగాలు స్థాకులకే దక్కేలా చేశాము వెల్లడించారు. స్థాకతకు సంబంధించిన జీవో రెండేండ్ల పాటు కేంద్రం పెండింగ్‌లో పెట్టినా ఓపిక పట్టాము చెప్పారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధం కావాలు సూచించారు. గతంలో 7 వేల మంది బీసీ విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం ఉండేదు, ప్రస్తుతం 281 బీసీ హాస్టళ్లను ఏర్పాటు చేశాము కవిత అన్నారు. రూ.1300 కోట్లతో లక్షా 32 వేల వెనుకబడిన తరగతుల ఇచ్చామన్నారు. అయినా రైతులకు చేసిందేమీ లేదు విమర్శించారు. టీఆర్ఎస్ చేసిన పనులను కూడా తామే చేసినట్టు బీజేపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు వెల్లడించారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీజేపీ ఎందుకు విమర్శించరు కవిత ప్రశ్నించారు. పసుపు బోర్డు, ధరల పెరుగుదలపై ఎందుకు విమర్శించరు, ఇరు పార్టీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందేమోను సందేహం వ్యక్తంచేశారు.

### టీఆర్ఎస్ చేసిన అభివృద్ధి చూపించండి

టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు నెరవేర్చాము ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ప్రజలు కోరిన విధంగా కోరుట్ల, మెట్ పల్లి రెవెన్యూ డివిజన్లు, వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేశామన్న ఎమ్మెల్సీ కవిత, కోరుట్ల నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీకి పెట్టు కోట అన్నారు.
కాంగ్రెసోళ్లు రైతు రచ్చబండ పేరుతో గ్రామాలకు వస్తే ప్రకఅతివనాలు, డంప్‌యార్డులు, శ్మశాన వాటికలు చూపించాలన్నారు. తెలంగాణకు రావాల్సిన బకాయిలపై పార్లమెంటులో మాట్లాడాలు రాహూల్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరాలు డిమాండ్ చేశారు. వచ్చే ఎ్నికలలో జగిత్యాలలో ఉన్న అ్ని నియోజక వర్గాల్లో టీఆర్ఎస్ గెలిచేలా కార్యకర్తలు కఅషి చేయాలు ఎమ్మెల్సీ కవిత కోరారు.

### కొండగట్టు లో హనుమాన్ చాలీసా పారాయణం

కొండగట్టు అంజన్న స్నుధిలో నిర్వహించిన 108 హనుమాన్ చాలీసా పారాయణంలో ఎమ్మెల్సీ కవిత పాల్గన్నారు. దేవుడు పేరుతో రాజకీయం చేస్తే ఊరుకునేది లేదు, వాళ్లు జై శ్రీరాం అంటే మనం జై హనుమాన్ అనాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యేలు విద్యాసాగర్ రావు, సంజయ్ కుమార్, సుంకె రవిశంకర్, జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్, టిఆర్ఎస్ నాయకులు దావా సురేష్ , జెడ్పీటీసీ కె. రామ్ మోహన్ రావు, జిల్లా లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్రశేఖర్ గౌడ్,మ్యుపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గన్నారు.

# తమిళనాడులోనూ కొత్త వేరియంట్

ప్రకటించిన ఆరోగ్యశాఖ మంత్రి

చెన్నై,మే21: కరోనా వైరస్ చిన్న గ్యాప్ ఇచ్చి మళ్లీ దడ పుట్టిస్తోంది. కొత్త రూపం దాల్చుకొని ప్రజలపై పంజా



విసురుతోంది. ఇప్పుడిప్పుడే హమ్మయ్యా అనుకుంటున్న ప్రజలను బాబోయ్ అంటూ భయాందోళనకు గురిచేస్తోంది. భారత్‌లోనూ ఒమిక్రాన్ సబ్ వేరియంట్ కేసులు కలకలం రేపుతున్నాయి. మొన్నటికి మొన్న ఒమిక్రాన్ బీఏ.4 తొలి కేసు హైదరాబాద్‌లో వెలుగు చూడగా.. తాజాగా తమిళనాడులో రెండో కేసు నమోదయ్యింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ ధృవీకరించారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. చెంగళ్‌పట్టు జిల్లాలోని నవలూరుకు చెందిన వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు తెలిపారు. కాగా బీఏ4 వేరియంట్ మొట్టమొదటిసారిగా 2022 జనవరి 10న దక్షిణాఫ్రికాలో వెలుగుచూసింది. ఆ తర్వాత ఆఫ్రికా దేశాలన్నింటిలోనూ ఈ కేసులు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఇండియా సార్స్ కోవ్ 2 జీనోమిక్స్ కన్సార్షియం ఈ నెల 23న బులెటిన్ విడుదల చేయనుంది. అయితే ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ః౦.4 లేదా ః౦.5 సోకిన వ్యక్తులకు కొత్త లక్షణాలు ఏవీ కనిపించడం లేదని వైద్యులు చెబుతున్నారు. అంతేగాక ఈ కొత్త వేరియంట్లు పెద్దగా ప్రమాదకరమైనవని కావని అభిప్రాయపడుతున్నారు. ఇక బీఏ.4 సబ్ వేరియంట్ హైదరాబాద్‌లో నమోదు అయిన విషయం తెలిసిందే. బీఏ.4 తొలికేసు వెలుగుచూసిన తర్వాత అతనితో కాంటాక్ట్ అయిన వారిని గుర్తించే పనిలో ఉన్నామని అధికారులు పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా నుంచి హైదరాబాద్ వచ్చిన వ్యక్తి ఈ వేరియంట్ బారిన పడినట్లు అధికారులు తెలిపారు. సంబంధిత వ్యక్తిలో లక్షణాలు ఏవీ లేవని వైద్యులు వెల్లడించారు.



బుద్దేశపల్లి లో జలహితం, జనహితం కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఎంపిపి ఎడ్ల చిట్టిబాబు, జడ్పిటిసి బత్తిని అరుణ, బుద్దేశపల్లి సర్పంచ్ కదారి నర్సవ్వ, ఎంపిడివో ప్రవీణ్, ఎంపీవో నరేష్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ జడ్పీ హైస్కూల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య కలెక్టర్, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో కృష్ణవేణి

### మారుజోడు రాంబాబు యువసేన ఆధ్వర్యంలో

## విద్యార్థులకు స్టేషనరి అందచేత

**జనగామ మే 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామంలో మారుజోడు రాంబాబు యువసేన ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్తులకు స్టేషనరీ అందించారు. ఈ కార్యక్రమంలో మారుజోడు రాంబాబు యువ



సేన వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, చిలుపురి రవి గైని మహేందర్, రంగు రాంబాబు, చిక్కుడు సమ్మయ్య, రంగు అనిల్, కొండబోయిన నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ ప్రొఫైల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**రుద్రంగి మే 21 (ప్రజామంటలు):** ఆరోగ్య తెలంగాణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న ఈ హెల్త్ ప్రొఫైల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి బాబు అన్నారు. శనివారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఈ హెల్త్ ప్రొఫైల్ ను గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేశారు. సందర్భంగా కార్యదర్శి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ ప్రొఫైల్ ను వినియోగించుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు నెంబర్ తో అనుసంధానం చేసే రక్తనమూనాలను సేకరించి ఫలితాలను వెల్లడిస్తారని, మనం ఏ ఆసుపత్రికి వెళ్లిన ప్రతి డాక్టర్ మన ఆధార్ నెంబర్ కొట్టగానే మన



హెల్త్ ప్రొఫైల్ ఇన్ఫర్మేషన్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయన్ ఎమ్ రజిత,ఆశ వర్కర్ కవిత, తిక్క భూమయ్య, బొల్లోజి రవి, పిసరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎమ్ కన్వీనర్ శశాంక్ ఆర్య మృతి

### సంతాపం తెలిపిన నాయకులు



**సికింద్రాబాద్ మే 21 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గ బీజేవైఎమ్ కన్వీనర్, మోడీ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శశాంక్ ఆర్య శనివారం మృతి చెందినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈసందర్భంగా పలువురు నేతలు ఆయన నివాసానికి వెళ్ళి, పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. రాజకీయాలకు అతీతంగా శశాంక్ ఆర్య అన్ని పార్టీల నాయ కులతో ఎంతో సఖ్యతగా, ఆత్మీయంగా ఉండేవారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత మర్రి పురురవరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## వేసవిలో ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరం

**స్టేషన్ ఘన్పూర్ మే 21 (ప్రజామంటలు):** వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు చేతుల మీదుగా తమ్మడపల్లి గ్రామంలో విద్యార్థి విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వడం జరిగింది, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... వేసవి సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు ఈ విద్యనభ్యసిస్తున్న అందుకు వారిని అభినందించారు. అదేవిధంగా గ్రామంలోని యువత కూడా ఈ శిక్షణ అభ్యసించి నట్లయితే చెడు



మార్గంలో వెళ్లకుండా యువతలో క్రమశిక్షణ మరియు జీవితంలో వస్తున్న ఒడిదుడుకులను తట్టుకొని తన సమస్యలను తాను పరిష్కరించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చిలువేరు శివయ్య గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారపెల్లి కుమార్ మాజీ ఉప సర్పంచి అన్నెపు కొమురయ్య టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాపర్తి రాజ్ కుమార్, గిరగాని కుమార్, మాస్టర్స్ అన్నెపు రాజేంద్రం, కొంతం యాదగిరి పాల్గొన్నారు.



సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ భవనంలో గ్రంథాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

## విధి నిర్వహణలో అలక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జనగామ మే 21 (ప్రజామంటలు):** అధికారులు విధి నిర్వహణలో అలక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య హెచ్చరించారు. శనివారం కలెక్టర్ రఘునాథపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు తీరుతెన్నులను స్వయంగా సందర్శించి పరిశీలించారు. 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లను మండలంలోని నిడిగొండ, రఘునాథపల్లి పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. నిడిగొండ పాఠశాలలో సి.సి. కెమెరాల ఏర్పాటు, బెంచీల ఏర్పాట్లు మార్పించాలని, నిర్వహణ తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని డి.ఈ.ఓ. ను ఆదేశించారు. రఘునాథ్ పల్లి పాఠశాలలో తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ప్రాంగణంలో పూలమొక్కలు పెట్టించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎల్లారెడ్డి గూడెంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తూ చెత్త చెదారం తొలగించిన అనంతరం చదును చేసి సమాంతరంగా క్రీడలకు అనువుగా మార్చాలన్నారు. రఘునాథపల్లి పాఠశాల క్రీడా ప్రాంగణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలని అలాగే రవాణా కూడా చేయించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ని రోజా రాణి ని ఆదేశించారు. మండలంలోని రైస్ మిల్లును సందర్శించి ట్రక్ షీట్ లకు తగినట్లుగా రవాణా జరుగుతున్నదా లేదా అన్నది కంప్యూటర్ ద్వారా పరిశీలిస్తూ పర్యవేక్షణ బాగోలేదని అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అదే గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీని సందర్శించారు. మొక్కల ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సెగ్రిగేషన్ లేదని, మొక్కల ఎదుగుదల కూడా సరిగాలేదని ఈ.జి.ఎస్. టి.సి. శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని డి.ఆర్.డి.ఏ.పీడీ ని ఆదేశించారు. ముందుగా మొక్కలు రాని బ్యాగులు సెగ్రిగేషన్ చేపట్టాలని వేగవంతంగా మొలకెత్తే బొప్పాయి, మునగ వంటి మొక్కలు పెంచాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డి.ఆర్.డి.ఏ. పీడీ రాంరెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, ఎంపిడిఓ ఎం.డి. ఆసిమ్, డిటి లచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిలో మౌళిక వసతులు కరువు

- మండుటెండలో ఉపాధి హామీ పనులు.
- రోజుకు యాభై రూపాయల నుంచి వంద రూపాయలలోపే కూలి



**చిగురుమామిడి మే 21 ( ప్రజామంటలు):** మండుటెండలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు సరైన మౌళిక వసతులు లేక నాన ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రత రోజురోజుకీ పెరుగు తుండటంతో మండల వ్యాప్తంగా ఉపాధిహామీలో భాగంగా పనిచేసే స్థలాల్లో కనీస వసతులు లేకపోవడంతో కూలీలు చెట్లకింద సేద తీరుతున్నారు . నిల్వనీడ కోసం పందిర్లు సైతం ఏర్పాట్లు చేయడం లేదు మెడికల్ కిట్లు , నీటి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని కూలీలు చెబుతు న్నారు ... మండలంలోని 17 గ్రామాలలో 9989 జాబ్కార్డులకు గాను 20599 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం వీరిలో రోజుకు 5914 మంది ఉపాధిహామీ పనులకు వెళుతున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి రోజు ఉదయం 6 నుంచి 11 గం టల లోపలే పనులు ముగించుకుని ఇంటికి వెళుతున్నారు. కొన్ని గ్రామాలలో ఇలా వస్తూ అలా వెళ్తూ మాస్టర్ వేసుకుని వెళ్లడం విశేషం ప్రస్తుతం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 40 మంది మేట్లు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శుల పర్యవేక్షణలో పనులు నిర్వహిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఈజిఎస్ పనులకు ఒకే సాఫ్ట్వేర్ అమలు చేస్తుండడం వల్ల ఆన్ లైన్ ల డాటా ఎంట్రీ చేసేటప్పుడు ఉపాధిహామీలో అనేక మార్లు తప్పులు చోటుచేసుకున్నాయి. కూలీలకు డబ్బులు పదక నెలల తరబడి ఎదురుచూస్తున్నారు . కొన్ని గ్రామాలలో కొంతమందికి కూలి గిట్టుబాటు కావడం లేదు యాభై నుంచి వంద రూపాయల లోపు రావడంతో పనులు రావడానికి ముందుకు రావడం లేదు కొంతమందికి డబ్బులు జమ అయినా పూర్తిగా పడలేవని ఆందోళన చెందుతున్నారు. చేసిన పనులకు నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో ట్రాక్టర్లు పెట్టడానికి రైతుల వ్యవసాయ భూములకు రోడ్లు పోయడానికి ట్రాక్టర్ ఓనర్లు ముందుకు రావడం లేదు. జాబ్కార్డులు ఉండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో డబ్బులు జమకాక పోవడంతో కొంతమంది కూలీలు వేరే బ్యాంకు లలో కొత్త బ్యాంక్ ఖాతాలను తెరవాల్సివస్తోంది. కొన్ని గ్రామాలలో, పనులకు రాకున్నా పనికి వచ్చినట్లుగా మేట్లు మస్టర్లు వేసి వారి పేరిట వచ్చే డబ్బులను కాజేస్తున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి జాబ్కార్డులు పొందిన వారిలో కొంతమంది పనులకు హాజరు కాకపోవడంతో వారి పేర్లమీద మేట్లు హాజరు వేయడంతో పనులకు వచ్చినవారితో పాటు రానివారు సైతం డబ్బులు పొందుతున్నట్లు ఇలా చాలా ఆరోపణలు వస్తున్నాయి. మేటి సగం పనికిరాని కూలీ సంఘం డబ్బులు తీసుకున్నట్లు తెలుస్తోంది దీనిపై మండల ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని ఉపాధిహామీ కూలీలు గ్రామస్తులు కోరుతున్నారు.

## బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### ఉన్నత వర్గాలకు ధీటుగా బీసీలకు ఉద్యోగాలు రావాలి

**కరీంనగర్ మే 21 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో వెనుకబడిన తరగతుల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి వేసవి సాంస్కృతిక పోటీ సంబరాలనునగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా కలెక్టర్ అర్‌వి కర్ణన్‌తో కలిసి బిసి సంక్షేమ, పౌరసరఫాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. మంత్రి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీలు ఆర్థికంగా, సామాజికంగా ముందుండాలనే ధ్యేయం తో రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమానికి కోట్లాది రూపాయలు వెచ్చించి గొప్ప గొప్ప పథకాలను అమలు చేస్తోంది. రాష్ట్రం ఏర్పడక ముందు కేవలం 9 గురుకులాలు ఉండేవని అందులో 16 వేల మందికి మాత్రమే అవకాశం ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుక 280 బిసి గురుకులాలను ఏర్పాటు చేసి అందులో 1.52 లక్షల మంది బిసి పిల్లలకు విద్యను అందించడం, ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి 1.25 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది. గతంలో ముక్కిపోయిన, దొడ్డు, పురుగుల బియ్యం వసతిగృహాల పిల్లలకు అందించే వారు నేడు గురుకులాలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడం జరుగుతుంది. బీసీలకు గొప్ప గొప్ప పథకాలు అమలు చేయడంతోపాటు ఆత్మగౌరవ భవనాలను నిర్మించడం



జరిగింది. గతంలో యూ.పి.ఎస్.సి, ఏపీపీఎస్సీ ఒకసారి 1000 కంటే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం ఒకేసారి 83 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ప్రతిభ ఉన్నవారికి కచ్చితంగా ఉద్యోగం వస్తుంది ప్రతిభను నమ్ముకుని ఉన్నత వర్గాలకు ధీటుగా బీసీలు ఉద్యోగాలు పొందాలి అన్నారు.

అనంతరం బీసీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను తిలకించి విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి రాజ మనోహర్, కార్పొరేటర్లు, బిసి సంక్షేమ వసతిగృహాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకెళ్తున్న సనత్ నగర్

### మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



**సికింద్రాబాద్ మే 21 (ప్రజామంటలు):** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సనత్ నగర్ నియోజకవర్గం దూసుకెళు తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ లో రూ.6.31 కోట్ల విలువైన 16 అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. మహంకాళి ఆలయం వద్ద చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను బోనాల నాటికి పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉదయం వేళల్లో ట్రాఫిక్ రద్దీ ఉంటున్నందున అత్యధికంగా రాత్రి వేళల్లో పనులు చేపట్టేలా చూడాలని చెప్పారు. నల్లగుట్టలో తక్కువ నీరు సరఫరా అవుతుందని స్థానిక మహిళలు విన్నవించారు. నిర్లక్ష్యం చేయకుండా, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ జీఎమ్ రమణారెడ్డి ని ఆదేశించారు. నల్లగుట్ట పార్క్ అభివృద్ధి కి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించి అందజేయాలని అధికారులను ఆదేశించారు. తమ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థాని కులు మంత్రిని కోరగా, ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గైదన్ బాగ్ లో ని అంతర్గత రహదారుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. పాన్ బజార్ లోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా క్రిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎలెక్ట్రికల్ డీఈ శ్రీధర్‌ను ఆదేశించారు. కాచి బౌలి హరిజన బస్తీలో నాలా పై వంతెన నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం స్థానికులతో మాట్లాడారు. నాలా పరిసర ప్రాంత ప్రజలు వ్యర్థాలను నాలాలో వేయవద్దని, దాని వలన మీకే ఇబ్బందులు ఎదురవు తాయని చెప్పారు. ఇప్పటికే నాలాల పూడిక తొలగింపు పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. బస్తీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కమ్యూనిటీ హాల్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం 20 వేల లీటర్ల వరకు ఉచితంగా త్రాగునీటిని సరఫరా చేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుచిత్ర, అత్తిలి అరుణ గౌడ్, కిరణ్మయి, డీసీ ముకుంద రెడ్డి ఈఈ సుదర్శన్, ఏఎమ్ఓహెచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ మండల్ చిన్నపెండ్యాల కస్తూరిబా గర్ల్స్ స్కూల్ లో 10వ తరగతి పిల్లలకు మాలోతు రమేష్ నాయక్ జన గామ జిల్లా దిశా కమిటీ మెంబెర్ ఎగ్జామ్ ప్యాడ్ మరియు ఎగ్జామ్ సామాగ్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రాజన్ బాబు, స్కూల్ ఎస్ ఓ ప్రశాంతి, పిఇటి హేమావతి, స్టాఫ్ పిల్లలు పాల్గొన్నారు.





## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వీడ్కోలు

### - పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ మే 21 (ప్రజామంటలు):** రూరల్ మండల చల్ గల్ పండ్ల మార్కెట్ లో జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ దామోదర్ రావు, వైస్ చైర్మన్ మోసిన్, మరియు పాలకవర్గాన్ని సన్మానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. చంద్ర శేకర్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్, ఎంపీపీ పాలెపు రాజేంద్ర ప్రసాద్, పాక్స్ ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, ఆత్మ ఛైర్మన్ రాజీ రెడ్డి, రాయికల్ ఎంసీ ఛైర్మన్ గన్నే రాజిరెడ్డి, సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న, ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, రైతులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

### శ్రీ వేంకటేశ్వర స్వామి ఊరేగింపులో పాల్గొన్న జేఎస్ఆర్

**చిగురుమామిడి మే 21 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో లో లో శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్రలో పాల్గొన్న హుస్నాబాద్ నియోజకవర్గం స్థానికులు వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి. (జేఎస్ఆర్) అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జేఎస్ఆర్. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... స్వామివారి ఊరేగింపు లో నన్ను ఆహ్వానించిన ఆలయ కమిటీకి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సురేందర్ రెడ్డి ని శాలువ తో ఘనంగా సన్మానించారు.



## ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### - జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్

**చిగురుమామిడి మే 21 (ప్రజామంటలు):** స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీం దర్ ముల్కనూర్ మాడల్ స్కూలులో పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై ప్రేరణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భముగా జడ్పీటీసీ మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి. ఆత్మ విశ్వాసముతో భయం, ఆందోళన, ఆత్మన్యూనత భావాన్ని అధిగమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరు కూడా బీద, మధ్య తరగతి





కుటుంబాలకు చెందిన వాళ్ళమని, విద్య ద్వారనే సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమన్నారు. కటిక దారిద్ర్యంలో కూడా అప్పటి పరిస్థితులను అధిగమించి డా. బి.ఆర్. అంబేద్కర్, అబ్దుల్ జె.కలాం లాంటి వారు ఉన్నత చదువులు చదివారని, వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని అవకాశాలు అందిపుచ్చుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం వరంగల్లులో జరిగిన హ్యాండ్ బాల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు, హాల్ టికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కల్పన, అధ్యాపకులు ప్రియంవద, కేదారేశ్వరి చారీలు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ 31వ వర్థంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని వీర్ భూమి వద్ద రాజీవ్ గాంధీ సమాధి వద్ద హనుమకొండ జిల్లా కార్యదర్శి భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామానికి చెందిన చిదురాల సురేష్ ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ఢిల్లీలోని తల్కతోర స్టేడియంలో రాజీవ్ క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేరేళ్ళ శ్రీ సాంబశివ దేవాలయం ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

**ధర్మపురి మే 21 (ప్రజామంటలు):** మండలంలోని నెరేళ్ళ గ్రామంలో శ్రీ సాంబశివ దేవాలయం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 38 మంది ధర్మకర్తలు ఎన్నికగా వారిలో నుండి చైర్మన్‌గా కసారపు రాజగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అర్చకులు చైర్మన్‌తో సహా 37 మంది ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీని శాలువతో సన్మానిం చారు. ఆలయ నిర్మాణంలో కృషి చేసిన సాంబశివ దేవాలయం మాజీ చైర్మన్ కాశెట్టి మల్లేశంను శాలువతో సన్మానించి అభినందించారు.





## జనగామలో టిడిపి సభ్యత్వ నమోదు

**జనగామ మే 21 (ప్రజామంటలు):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కిని నరసింహులు జనగామ నియోజకవర్గ సభ్యత్వం నమోదు సరళి పర్యవేక్షణ భాగంగా శనివారం జనగామ లోని పట్టణం టిడిపి కార్యాలయంలో రమిని హరీష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి సభ్యత్వ నమోదు లపై సూచనలు సలహాలు చేశారు. జనగామ నియోజకవర్గ సభ్యత్వ నమోదుల పూర్తి బాధ్యత రామిని హరీష్ అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనగామ పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య, భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారం కృష్ణ చారి, జనగామ నియోజకవర్గ పరిశీలకులు సంజీవ రావు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఓగ్గు రాజు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురుగు సతీష్ గౌడ్, జనగామ మండల పార్టీ అధ్యక్షుడు నామాల శ్రీనివాస్ గౌడ్, బైరు బాబు, ఎండి ఇక్బాల్, ఖలీల్ సురేష్, కనకరాజు, కిషన్ ప్రసాద్. అన్వేష్ . బాలరాజు, సన్నీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద ఘటికలు మోగిస్తున్న మట్టి దిబ్బలు



**సైదాపూర్ మే 21 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం నుండి హుజురాబాద్ వెళ్లే రోడ్డు ప్రక్కన జియో లైట్ పనులు గత కొన్ని రోజుల నుండి జరుగు తున్నాయి. ఈ పనుల్లో భాగంగా రోడ్డు పక్కల తీసిన గొయ్యి దాని యొక్క మట్టి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి అని వాహనచోదకులు వాపోతున్నారు. ఈ రోడ్డుపై మట్టి ఉండటం వల్ల అనేక ప్రమాదాలకు దారి తీస్తుందని, రాకపోకలకు ఇబ్బందిగా మారాయని ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. సంబంధిత అధికారులు ఈ పనుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి త్వరగా మట్టి దిబ్బలను తీసివేయాలని పలువురు కోరుతున్నారు.

## ఇదం బ్రాహ్మ్యం సమూహము, కంచి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి వారికి భక్తిశ్రద్ధలతో భిక్షా వందనం

**సికింద్రాబాద్ మే 21 (ప్రజామంటలు):** స్కందగిరిలో జరిగిన, అతి పవిత్రమైన, అతి శ్రేష్టమైన, భిక్షా వందనం కార్యక్రమానికి, వేద పండితులు, అధికారులు, వైద్యులు సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఇదం బ్రాహ్మ్యం గౌరవ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, అనంత లక్ష్మి ఆధ్వర్యంలో, చక్కటి భజన, దైవ నామోచ్చారణ మధ్య కార్యక్రమాల నడుమ అత్యంత శ్రద్ధా భక్తులతో ఇదం బ్రాహ్మ్యం కుటుంబ సభ్యులందరూ స్వామివారి దర్శనం చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆరాధన భిక్షా కార్యక్రమము తదనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమానికి వేద పండితులు బ్రహ్మశ్రీ శివరామకృష్ణ శర్మ, ప్రముఖ పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్టు ఎం.వి.ఆర్. శాస్త్రి, జర్నలిస్ట్ స్వాతి, రైల్వే ఉన్నత అధికారి డాక్టర్ రవీంద్ర శర్మ, హైకోర్టు న్యాయవాది ఓగిరాల రమేష్, డాక్టర్ వ్యాకరణం నాగేశ్వర్, గుండి, చరణ్ శర్మ, వెంకటేశ్వర రావు, శంకర వెంకట కృష్ణ ప్రసాద్ శర్మ, గురువాయూరు (కేరళ) శ్రీకృష్ణ దేవాలయ ట్రస్ట్ మెంబర్. శ్రీ లక్ష్మి అవధానం- ప్రముఖ సంగీత విద్వాంసులు మరియు జర్నలిస్ట్, తదితరులు పాల్గొన్నారు.



## జనగామ మేము సైతం ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ మే 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని యువతీ, యువకులు కలిసి విద్యా, వైద్యం, ఆహారం, సహాయం నినాదంతో సామాజిక సేవే లక్షంగా మీ ముందుకు వచ్చి మేముసైతం ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కెకె హాస్పిటల్స్ డాక్టర్ సుల్తాన్ రాజ్ చేతుల మీదుగా మేము సైతం ఫౌండేషన్



పోస్టర్ రిలీజ్ చేశారు. మేము సైతం ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం నిలువ నీడ లేని నిరాశ్రయులకు ఆహారం అందించడం. విద్యకు దూరమవుతున్న చిన్నారులకు విద్యను అందించడం, వైద్యం చేసుకోలేని పేదలకు అండగా ఉండడం. ప్రతి ఒక్క నిరుపేద నిరాశ్రయులకు సహాయం చేయడమే మేము సైతం ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం. మేము సైతం ఫౌండేషన్ సభ్యులు గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, అబ్బాస్, అసర్ల సుభాష్, అజయ్, శివ, రుద్ర అనూష ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల 5కె రన్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**హుస్నాబాద్ మే 21 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లో 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు 5కె రన్ నిర్వహణ పోస్టర్ ను హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... హుస్నాబాద్ పట్టణ



మహిళలు ఈ 5కే రన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు గాను ఈ 5కే రన్లో గెలుపొందిన మొదటి విజేతకు లక్ష రూపాయలు, రెండవ విజేతకు 60,000/-, మూడవ విజేత కు 25,000/- ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట్ జెడ్ పి టి సి భూక్యా మంగ, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్, సిఐ రఘుపతి రెడ్డి, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ ముఖ్య భూ పరిపాలన అధికారికి వీఆర్ఏల వినతిపత్రం

**హైదరాబాద్ మే 21 (ప్రజామంటలు):** వీఆర్ఏల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు వీఆర్ఏ రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు శనివారం 21 05 2022 రోజున సిసిఎల్ఎ కార్యాలయం హైదరాబాద్ వద్ద నిర్వహించబడు శాంతియుత నిరసన కార్యక్రమము



(సీ.సీ.ఎల్.ఏ నిర్లక్ష్య వైఖరికి నిరసన గా) పురస్కరించుకొని చలో హైదరాబాద్ కు బయలుదేరుతున్న రాష్ట్రంలోని అన్ని మండలాల్లో వి ఆర్ఏ లను ముందస్తుగా అరెస్టు చేయడం దారుణం. మా సమస్యలు పరిష్కారం చేయకపోగా, శాంతియుత నిరసనకు అనుమతి ఇవ్వకపోవడం, అరెస్టులు చేయడం చాలా బాధాకరం. అమ్మ అన్నం పెట్టదు అడుక్కుతినే వద్దు అనే విధంగా ఉంది ప్రస్తుత పరిస్థితి. స్వయంగా వారు సమస్యలు పరిష్కరించారు నిరసన కార్యక్రమాలు చేస్తే మాత్రం అడ్డుకుంటారు. ముఖ్యమంత్రి ప్రగతి భవన్లో వీఆర్ఏలకు 24.02.2017 రోజున పే స్కేలు కల్పిస్తామని, వారసులకు ఉద్యోగాలు మరియు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు. నేటికీ అమలు కాలేదు.

ముఖ్యమంత్రి అసెంబ్లీలో 9-9-2020 కొత్త రెవెన్యూ చట్టం ప్రవేశపెడుతూ వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ వి.ఆర్.ఏ. ల అందరికీ పే స్కేలు కల్పిస్తామని ప్రకటన చేసి ఉన్నారు. కానీ నేటికీ నెరవేరలేదు. ముఖ్యమంత్రి మరల మార్చ్ 15, 2022 రోజున అసెంబ్లీలో అర్హులైన వారికి పదోన్నతులు, మిగిలిన అందరికీ పే స్కేలు కల్పిస్తామని ప్రకటించారు. కానీ నేటికీ నెరవేరలేదు. వీఆర్వో వ్యవస్థ అనంతరం వీఆర్ఏలకు పదోన్నతి అవకాశం చేజారి పోయింది. పోగా వీఆర్వోల పని భారం మొత్తం వి.ఆర్. ఏ లపై పడి పని భారం పెరిగింది.
రావాల్సిన పదోన్నతులు రాలేదు. ప్రభుత్వం ప్రకటించిన పే స్కేలు రాలేదు కానీ అధిక పని భారం, ఆర్థిక ఇబ్బందులు మానసిక ఒత్తిళ్లకు గురై ఇటీవల కొంత మంది ఆత్మహత్య చేసుకోవడం, కొంతమంది విధుల నిర్వహణలో హత్యలకు గురికావడం దాడులకు గురి కావడం జరుగుతుంది. కావున సిసిఎల్ఎ వీఆర్ఏల పే స్కేల్ వెంటనే అమలు చేసి జీవో విడుదల చేయాలని వీఆర్ఏల పదోన్నతులు పునరుద్ధరించాలని వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నం. దేవుడు కరుణించిన పూజారి కరుణించని చందంగా తయారైందని సిసిఎల్ఎ తీరు అని ఆవేదన వ్యక్తం చేశారు.

## పొలాసలో రచ్చబండ పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్

**జగిత్యాల రూరల్ మే 21 (ప్రజామంటలు):** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ వరంగల్లో ఇచ్చిన రైతు డిక్లరేషన్ ను ప్రజల్లోకి తీసుక వెళ్లేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మొదటగా జగిత్యాల రూరల్ మండలం



పొలాస గ్రామములో ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ గాజెంగి నందయ్య భారతి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఎ మ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... సర్వరోగ నివారిణిగా జిందాతిలిస్మాత్గా రైతుబందు మారిందని ఎద్దేవా చేశారు. మంత్రి మల్లారెడ్డికి 500 ఎకరాలకు రైతుబంధు ఇస్తున్నారని ఎద్దేవాచేశారు. గుట్టలకు,పుట్టలకు కూడా రైతుబందు ఇస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అమలుచేసేది రుణమాఫీ కాదని, వడ్డీ మాఫీ పతకం అని తెలంగాణ ప్రభుత్వానికి చురకలు వేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రైతులకు కల్పించాల్సిన 4 శాతం వడ్డీ రాయితీ నిలుపుదల చేసి ఆ సొమ్మును ఇతర పనులకు మళ్లించారని, అంతే కాకుండా మద్దతు ధర, విత్తనాల రాయితీలు పూర్తిగా నిలిపివేశారని, వడ్డి రాయితీలు ఇవ్వక అన్ని నిలిపివేసి రైతుబందు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. నేను చెప్పింది తప్పయితే ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ విసిరారు. 2014 లో క్రూడాయిల్ ఎంత ధర ఉందొ ఇప్పుడు కూడా దాదాపు అంతే ధర ఉంది.ఎందుకు డీజిల్,పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయి. డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ ప్రజల నడ్డివిరుస్తున్నారని మండిపడ్డారు.నిత్యావసర సరుకుల ధరలు 40 శాతం పెరిగినాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడు దొంగల్లా వ్యవహరిస్తూ అటు దేశాన్ని,ఇటు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని,రైతు డిక్లరేషన్ ను కచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చేర్మెన్ గిరి నాగభూషణం, జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల అధ్యక్షులు జున్ను రాజేందర్, శ్రీరాముల గంగాధర్, పోరండ్ల సర్పంచ్ పొగల్లా శ్రీనివాస్ రెడ్డి, అనంతారం సర్పంచ్ జలందర్, మాజీ ఎంపీపీ ధర రమేష్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటి పర్తి దేవేందర్ రెడ్డి, బండ శంకర్, కండ్లపెల్లి రాదా కిషన్, మరియు పెద్ద ఎత్తున రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

### చదువుతో పాటు ఆటలు ముఖ్యమే : జిల్లా అడిషనల్ ఎస్పీ రూపేష్

**జగిత్యాల మే 21 (ప్రజామంటలు):** విద్యార్థులు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని దానికి అనుగుణంగా కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ రూపేష్ అన్నారు. జగిత్యాల సేవా




భారతి ఆధ్వర్యంలో 3 నుండి 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సంస్కార సాధన శిబిరాన్ని నిర్వహించారు. గత పది రోజులుగా నిర్వహించిన ఈ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని స్థానిక గీతా విద్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ.... విద్యార్థులు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దానికనుగుణంగా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే విజయం సాధించవచ్చున్నారు. విద్యార్థులు కేవలం చదువుపైనే దృష్టి పెట్టకుండా శారీరకంగా, మానసికంగా ఎదిగే విధంగా ఆటలు, వ్యాయామం,యోగా ను నిత్యం సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న గ్రామ భారతి ప్రాంత ప్రముఖ్ జిన్నా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... సేవాభారతి ద్వారా రాష్ట్రంలో లక్ష యాభై వేల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలల్లో మార్కులు,ర్యాంక్ ల పైనే దృష్టి పెడుతున్నారు.

తప్ప క్రమశిక్షణ, సంస్కారం వంటి విషయాలు భోదించే పరిస్థితి లేదన్నారు. సేవాభారతి ఆధ్వర్యంలో పిల్లలకు మంచి సంస్కారం అందించడం తో పాటు సాంప్రదాయక ఆటలు, దేశ సంస్కృతి పై అవగాహన పెంపొందించే విదంగా శిక్షణ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ శిక్షణ శిబిరానికి తమ పిల్లలను పంపిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్య క్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. రాచకొండ శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలక్ జిడిగే పురుషోత్తం, కౌన్సిలర్లు రాజ్ కుమార్, గుర్రం రాము, వాల్మీకి ఆవాస కార్యదర్శి మదన్ మోహన్ రావు, అశోక్ రావు, సంపూర్ణచారి, సాయి మధుకర్, సంతోష్, మునీంద్ర, రాజన్న, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత రాజీవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ మే 21 (ప్రజామంటలు):** నేటి యువత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ రోజు భారత దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రపంచంలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుందంటే దానికి కారణం ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషియే నని మాజీ మంత్రి, ఎన్.డీ.ఎమ్.ఏ మాజీ ఉపాధ్యక్షులు మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 31 వ వర్ధంతిని పురస్కరించుకుని బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోయిగూడ ఐడీహెచ్ కాలనీ ప్రాంతములోని ఆయన విగ్రహమునకు శనివారం ఉదయం మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం న్యూ బోయిగూడ ఫ్లోరా హొటల్ సమీపములో పేదలకు అన్నదాన కార్యక్రమమును మర్రి శశిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.... దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే దేశానికి ప్రధాన మంత్రి అయ్యారని , ఆయన హాయంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించిన విజయాల ఫలాలు నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు శీలం ప్రభాకర్, యం. ఆర్. శ్రీనివాస్, నియోజకవర్గంలోని వివిధ డివిజన్



అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, అంబాలా ఈశ్వర్ బాబు, దయానంద్, నాయకులు గుర్రమ్ మల్లేశ్, పి. నరేందర్, వేద్ ప్రకాష్ యాదవ్, మాంచాల గోపి, పార్శి మహేష్, వి. సందీప్ ఆనంద్, చంద్ర పాల్ రెడ్డి, బొజ్జ నర్సింగ్ రావు, పార్శి పరమేశ్, య.జగదీష్, సగత్ వాళ వంశీ, జి. శ్యామ్, బి. రాములు, అనిత మాధవి, లక్మణ్, విశ్వనాథ్ ప్రతాప్ యాదవ్, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ ఆశయాలను నెరవేరుస్తాం

**సికింద్రాబాద్ మే 21 (ప్రజామంటలు):** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 31వ వర్ధంతి సందర్భంగా శనివారం సికింద్రాబాద్ అడ్డగుట్టలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసిన రాష్ట్ర టీ.పీ.సీ.సీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దాడిగా సందీప్ రాజ్, డివిజన్ అధ్యక్షుడు గంట రాజు సాగర్ లు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సందీప్ రాజ్ మాట్లాడుతూ..స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల నెరవేరుస్తామని, ఇందుకోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎ బ్లాక్ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు కొమరమ్మ, డివిజన్ ఉపాధ్యక్షులు సుదర్శన్, యూసుఫ్, సిటీ సెక్రటరీలు చంద్రకళ, సులోచన అసంఘటిత కార్మికులు సిటీ చైర్మన్ గాడికాని సంతోష్, సికింద్రాబాద్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంత కృష్ణ రావు, లీగల్ నవీన్, హైదరాబాద్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ భూపతి హరి, ఎస్సీ సెల్ రవిశంకర్ డివిజన్ సెక్రెటరీ కదిర్, యువజన నాయకులు సాయి చందర్, బాలు , పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంకు నిరుద్యోగ యువతకు అవసరమైన పాఠ్య పుస్తకాలను పంపించండి

### - జిల్లా గ్రంథాలయ డైరెక్టర్, ఎంపీపీ జాజాల భీమేశ్వరి

**ఇబ్రహీంపట్నం మే 21 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గ ప్రాంతంలోని వివిధ గ్రామాలలోనీ గ్రంథాలయంలో అన్ని రకముల పార్టీ పుస్తకములు మరియు నిరుద్యోగ ఉద్యోగం కొరకు పోటీ పడటానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలను, ఈ క్రింద తెలుపబడిన మండలంలోని గ్రామాల గ్రంథాలయంలోని కి సమకూర్చాలని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ ని కోరినామని జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఎంపీపీ జాజాల భీమేశ్వరి తెలిపినారు, ఇబ్రహీంపట్నం మండలం గ్రామాలు గోదురు, వేములకుర్తి, ఏర్దడి, వర్షకొండ, మల్లాపూర్ మండలం ముత్యంపేట్, రాఘవపేట్, వేంపల్లి వెంకటరావుపేట్, కొత్త ధర్మాజ్ పల్లి, మెట్పల్లి మండలం వెల్లుల్ల,బండ లింగాపురం, మేడిపల్లి (ప), ఆత్మకూర్, కొనరావుపేట్, వేంపేట్, కోరుట్ల మండలం వెంకటాపూర్, ఐలాపూర్, మోహన్ రావు పేట్, మాదాపూర్ ,గ్రామాల గ్రంథాలయాలలో పుస్తకాలు సమకూర్చారని కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఎంపీపీ జాజాల భీమేశ్వరి, మండల ఎం పి టి సి ఫారం మండల అధ్యక్షుడు పొన్నకంటి చిన్న వెంకటి, జాజాల జగన్ రావు పాల్గొన్నారు.



## ఘనంగా బొంబాయి పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**గొల్లపల్లి మే 21 (ప్రజామంటలు):** మండలంలోని శ్రీ రాములపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత ఆలయం లో బొంబాయి పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరుగు



తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల శనివారం పోచమ్మ తల్లి విగ్రహం అశేష భక్త జనం సందోహం నడుమ ఆలయ పూజారులు కూర్మాచలం సత్య నారాయణ చార్యులు. శ్రీ కోటి శివ వేద బోస్ చరణాల నడుమ భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతకు పూజారులు నేతృత్వంలో నూతన జంట హొమము విశేష పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి గ్రామ దేవత మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంగాధర్ ఎంపీటీసీ ధనమ్మ లక్ష్మణ్ వార్డు సభ్యులు రాజిరెడ్డి, నాయకులు మల్లేశం శోభన్ స్వామి రెడ్డి రాంచందర్ రెడ్డి, వడ్లకొండ లక్ష్మీనారాయణ, మహేష్, లింగయ్య, మల్లయ్య, రామస్వామి, రమేష్, లక్ష్మీరాజం, బుచ్చన్న, తిరుపతి, బోధి చారి, టేబుల్ ట్రస్ట్ చైర్మన్ బొల్లి రాజన్న పాల్గొన్నారు.

## జగిత్యాలలో నేడు విద్యుత్ అంతరాయం

**జగిత్యాల మే 21 (ప్రజామంటలు):** తేదీ : 22.05.2022 సండే ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు 33/11 కేవీ హౌసింగ్ బోర్డు సబస్టేషన్ మెయింటనెన్స్ దృష్యా జగిత్యాల టౌన్ 3 సెక్షన్ పరిధిలోని తులసినగర్, ఇస్లాంపుర, గాంధీనగర్, ఇంద్రనగర్, నిజామాబాదు రోడ్, ఖిల్లగడ్డ, తీంఖాని, రహమత్ పుర, దగులమ్మ ఏరియా, ఈదగ, తెనుగువాడా, ఉప్పరిపేట, గీతవిద్యాలయం, బీట్బ జార్ వాణినగర్ , లలో సప్లై నిలిపి వేయబడును వినియోగదారులు సహకరించగలరని ఎండీ రహీం ఏ ఏఈ టౌన్ 3 జగిత్యాల ప్రకటన ద్వారా తెలిపారు.

## 25న టిడబ్ల్యుజెఎఫ్ జనగామ జిల్లా మహాసభ

**జనగామ మే 21 (ప్రజామంటలు):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా మహాసభ ఈనెల 25వ తేదీన జరుగుతుంది. ఆ రోజు సాయంత్రం 3 గంటలకు జనగాం జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్ సమీపంలో గల విజయ ఫంక్షన్ హాల్ లో జరిగే ఈ మహాసభకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య హాజరవుతారు. మహాసభ అనంతరం ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఉంటుంది. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, జర్నలిస్టుల రక్షణకు, హక్కుల సాధనకు నిరంతరం పోరాడుతున్న ఫెడరేషన్ లో జర్నలిస్టులందరు సమిష్టిగా సభ్యులుగా చేరాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, భాస్కర్, కొంగరి అర్జున్, బత్తిని అశోక్ విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బిఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందగా వారి ఆత్మ శాంతి చేకూరాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి చిత్రపటానికి



పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల చారి మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, దిలీప్ కుమార్మాజీ, శాసనసభ్యులు ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్మన్లు, సంఘ సేవకులు, ఇతర ప్రముఖులు హాజరైనారు.

## రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : రైతు రచ్చబండ

**జనగామ మే 21 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి సూచన మేరకు తెలంగాణ రాష్ట్రం మొత్తం రచ్చబండ జనగామ నియోజకవర్గం జనగామ పట్టణ శివారులో ఉన్న పిఎసిఎస్ కొనుగోలు సెంటర్లు సందర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి రైతులకు తెలియజేశారు. రైతు డిక్లరేషన్ ప్రచారంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగావు, వేమల్ల సత్యనారాయణ రెడ్డి, చెంచారపు బుచ్చి రెడ్డి, చింతకింది మల్లేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, రాందయకర్ రెడ్డి,దూడల సిద్ధయ్య, మినుకురి మహిందర్ రెడ్డి, కౌన్సిలర్ రాంచందర్, పి.హెచ్.సి. నాయకులు సమ్మయ్య యాదవ్, బురెల్లి సిద్దులు, మధు గౌడ్, మోర్తల ప్రభాకర్, వెంకట్ రెడ్డి, బైరగొని రఘు గౌడ్, రాజు, శ్రీను తదతరులు పాల్గొన్నారు.



### 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్‌తోపాటు
# పరీక్ష సామాగ్రి పంపిణీ

**ఇబ్రహీంపట్నం మే 21 (ప్రజామంటలు):** మండల పరిధిలోని గోధూరు హైస్కూల్ లో 46 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగ పడే ప్యాడ్స్, పెన్ను, పెన్సిల్, స్కేల్ లను ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు స్వంత నిధులతో పంపిణీ చేయడం జరిగినది. వీటితోపాటు విద్యార్థులకు హాల్ టికెట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, వెంకటస్వామి అడ్వకేట్, ఎక్స్ సర్పంచ్ చంద్రం గౌడ్, దేవదాస్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నాగరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల కోసమే ముఖ్యమంత్రి సహాయనిధి

**కథలాపూర్ మే 21 (ప్రజామంటలు):** పేదలకోసమే ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని తకల్లపెళ్ళి టీఆరెఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోచంపెల్లి నర్సయ్య అన్నారు. శనివారం గ్రామంలో మహాదేవు లక్ష్మికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరు అయిన రూ. 22.500 విలువగల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఎం.సి. డైరెక్టర్ పొన్నం



వసంత నరేందర్‌లు మాట్లాడుతూ అనారోగ్యానికి గురై అత్యవసర సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆది రెడ్డి, ముంజ రమేష్, కోట లక్ష్మీ నర్సయ్య, మేడిపెల్లి మోహన్ రెడ్డి, బొడ్డు రవి, క్యాతం రాజేష్, పిడుగు రాజేశం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చాడ వెంకటరెడ్డిని పరామర్శించిన సీపీఐ నాయకులు

హుస్నాబాద్ మే 21 (ప్రజామంటలు): హైదరాబాద్ లోని ఇటీవల సైనిస్ శస్త్ర చికిత్స చేసుకొని అనారోగ్యనికి గురైనా హుస్నాబాద్ మాజీ శాసనసభ పక్షనాయకులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ని హైదరాబాద్ లోని వారి ఇంట్లో ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించిన సిపిఐ పార్టీ నాయకులు. వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనేశ్, సీపీఐ జిల్లా



సమితి సభ్యులు కొమ్ముల భాస్కర్, మంద శ్రీనివాస్, బొజ్జపురి రాజు, అక్కనపేట మండల నాయకులు, చిట్టల కొమురయ్య, కొమ్మం మల్లరెడ్డి, బైరి శ్రీనివాస్, బైరి మహేష్, తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

**హుస్నాబాద్ మే 21 (ప్రజా మంటలు):** సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్., అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ తేదీ: 23-06-2022 నుండి 01-06-2022 వరకు (ఎస్ఎస్‌సి) 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న (83) పరీక్ష కేంద్రల వద్ద 144 సిఆర్పిసి సెక్షన్ విదించనైనది, తేది 23-05-2022 నుండి 01-06-2022 వరకు ఉదయం 6:00 నుండి సాయంత్రం 6:00 గం: వరకు అమల్లో ఉంటుంది. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి



500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

**జగిత్యాల జిల్లాకు విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గండి హనుమాన్ ఆలయం వద్ద ఘన స్వాగతం పలికిన టీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లు. అనంతరం గండి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.**



## జలహితం - జనహితంను
# సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ ఎల్.రమణ

**బుగ్గారం మే 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో సర్పంచ్ దమ్మ లతాశ్రీ - నర్సింగ్ ఆధ్వర్యంలో శనివారం జలహితం - జనహితం



(పొలానికి తడి, కూలికి ఉపాధి) ప్రత్యేక కార్యక్రమంను శాసన మండలి సభ్యులు ఎలగందుల రమణ ప్రారంభించారు. సాగు నీరు వృధా కాకుండా కాలువల్లో పూడిక తీసే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనలతో రెండవ విడత ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు ఎలగందుల రమణ చేతుల మీదుగా శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్సీ గా ఎన్నికై బుగ్గారం మండలానికి తొలిసారిగా హాజరైన ఎల్.రమణ ను శాలువా, పూల దండలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎల్. రమణ మాట్లాడుతూ.... జలహితం - జనహితంను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భాదినేని రాజమణి, జడ్పిటిసి రాజేందర్, వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుచెందర్ రావు, మండల రైతు సమితి అధ్యక్షులు తాంద్ర సత్యనారాయణ రావు మండల పార్టీ అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, మండల కో-ఆప్షన్ మెంబర్ యండి. రహమాన్, డిఆర్డీఏ పిడి యస్ వినోద్, ఎంపిడివో తిరుపతి, ఎంపీవో అఫ్జల్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వివిధ విభాగాల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ములుకనూర్‌లో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంకై స్థల పరిశీలన

**భీమదేవరపల్లి మే 21 (ప్రజామంటలు):** ప్రతి గ్రామ నివాస స్థలంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం నిర్మాణం చేయాలని ప్రభుత్వముచే జారీ చేయబడిన మార్గదర్శకాల మేరకు ములుకనూర్ లో స్థలాన్ని పరిశీలించినట్లు ఎంపీడీఓ లంకపల్లి



భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాప్రాంగణం ప్రతి గ్రామంలో ఒక ఎకరం స్థలంలో ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. 2022-23లో రాష్ట్రవ్యాప్తంగా యువతలో క్రీడలు మరియు ఆటలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం మరియు తెలంగాణను క్రీడా రాష్ట్రంగా నంబర్ 1 చేయడం లక్ష్యంగా తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం స్థాపించడానికి, మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయని తెలిపారు. క్రీడా ప్రాంగణం గ్రామం ప్రక్కనే ఉండాలని, గ్రామస్తులందరికీ సులభంగా అందుబాటులో ఉండాలన్నారు. జనాదరణ పొందిన క్రీడలు ఖో- ఖో, కబడ్డీ, వాలీ బాల్, లాంగ్ జంప్, ఎక్సర్సైజ్ బార్ - సింగిల్ మరియు డబుల్ లాంటి ఆటలకు అనుకూలంగా ఉండాలన్నారు. ఎంపీడీఓ వెంట గ్రామ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొమురయ్య, పంచాయతీ ఈఓ పూర్ణచందర్ వున్నారు.

## జలహితం-జన హితం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రవి

**గొల్లపల్లి మే 21 (ప్రజామంటలు):** కాలువల ద్వారా చివరి ఆయకట్టు రైతులకు నీళ్లు అందించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం- జిల్లా కలెక్టర్ రవి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశం మేరకు శనివారం జగిత్యాల జిల్లా



గొల్లపల్లి మండలంలోని గోవిందుపల్లి గ్రామంలోని ఎస్సారెస్పీ డి- 63 కాలువ లో రెండవ విడత జలహితం-జన హితం కార్యక్రమంలో భాగంగా పూడికతీత కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రణాళికలో భాగంగా ప్రతీ గ్రామానికి అందే కాళేశ్వర జలాలను సంపూర్ణంగా సద్వినియోగ పరుచుకుని వ్యవసాయ పంటలకు నీరందించే ఎస్ ఆర్ ఎస్ పి కాలువలు,సబ్ కాలువలు నూటికి నూరు శాతం పునరుద్ధరించే ముఖ్య ఉద్దేశ్యమే జలహితం జనహితం కార్యక్రమం అని అన్నరు. ఉపాధి హామీ కూలీల ద్వారా కాలువలలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే చెత్త, చెదారం పిచ్చి మొక్కలు, రాళ్లను తొలగించి మెయిన్, సబ్ కాలువల స్థితిగతులు, అవసరమైన మరమ్మత్తు పనులు గుర్తించాలని సూచించారు. ప్రతీ కాలువలో సాగునీరు వృధా కాకుండా పారకం జరిగేలా ఆశయంతో రూపొందించిన బృహత్తర కార్యక్రమం జలహితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట, జడ్పిటిసి జలంధర్, ఎంపీపీ శంకరయ్య, చందోలి సింగిల్విండో చైర్మన్ మాధవరావు, మార్కెట్ వైస్ చైర్మన్ బోయ పోతూ గంగాధర్, గోవిందుపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు శంకరమ్మ, ఉప సర్పంచ్ బద్దం అజిత్ రెడ్డి, ఎంపీడీవో, ఎంపిఓ, ఆర్ఐ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన తహాశీల్దార్ పోలం ఉమారాణి

**భీమదేవరపల్లి మే 21 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండల కేంద్రంలో శనివారం



తహాశీల్దార్ పోలం ఉమారాణి పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ములుకనూర్‌లోని మోడల్ స్కూల్, ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 23 సోమవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో తహాశీల్దార్ ఉమారాణి పదవ తరగతి పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్.ఎస్.సి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మోడల్ స్కూల్ ఇంచార్జీ తాళ్ళపల్లి వీరేశం ఏర్పాట్లను వివరించారు.

### అధిక ధరలు, పన్నుల వ్యతిరేకంగా
## ఈనెల 27, 30న సిపిఐ అధ్వర్యంలో ధర్నాలు

### మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి

**జనగామ మే 21 (ప్రజామంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అన్నివస్తువులపై అధిక ధరలు పెంచి మరోవైపు పన్నులు పెంచి, ప్రజలపై మోయలేని భారాలు వేసి ఆర్థికంగా కృంగ తీస్తున్న ప్రభుత్వాల ప్రజావ్యతిరేక చర్యలపై పోరాడాలని, అందులో భాగంగా ఈ నెల 27వ తేదీన అన్నీ మండల కేంద్రాలలో, 30 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు పెద్ద పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర నాయకులు సి. హెచ్. రాజారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జనగామ సీపీఐ జనగామ పట్టణ జనరల్ బాడీసమావేశం కామ్రేడ్ ఎం.డి.అజాం అలీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజారెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ లపై, బస్సు, విద్యుత్, పెట్రోల్, డిజిల్, గ్యాస్ వంటి వాటిపై



అధికంగా భారాలు మోపారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపిన భారాలు తగ్గే వరకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొప్పరి సోమయ్య, మంగళంపల్లి జనార్ధన్, ఎండ్రు వైకుంఠం, భానాల వెంకటేశ్వర్లు. చామకూర యాకుబ్, కొంపల్లి ఎల్లయ్య, చింతకింది అరుణ, కొంపల్లి విజయ, తోట సుశీల, గుగులోత్ సఖి, సుదర్శనం, పుప్పాల ఐలయ్య, తిప్పారపు తులసి, బోగ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీఎం ఆర్పీఎస్ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం

**సికింద్రాబాద్ మే 21 (ప్రజామంటలు):** బన్సీలాల్ పెట్ డివిజన్ పరిధిలోని పద్మారావు నగర్ లో శనివారం టీఎం ఆర్పీఎస్ రాష్ట్ర నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీఎం ఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు సింగిరెడ్డి పరమేశ్వర మాదిగ, వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటికె రాజు, మీడియా కన్వీనర్ ఇటికె గోపి లు హాజరయ్యారు. ఈ సందర్భంగ ముఖ్య అతిదులు మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలయ్యేలా చూడాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి. కెసిఆర్ బడ్జెట్లో 17700 కోట్ల రూపాయలు కేటాయించి దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు



చేయని దళితబంధు వంటి ఒక మంచి పథకాన్ని పేద దళితులందరికీ చెందేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో మాదిగలకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని,పేదల భూములకు ప్రత్యేక చట్టం ద్వారా రక్షణ కల్పించాలని, పేదలకు విద్యా,వైద్యం ఉచితంగా అందేలా చూడాలని, మాదిగ, ఉపకులలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గతంలో అధికారంలోకి రాగానే వంద రోజులలో ఏ, బీ, సీ, డీ, వర్గీకరణ బిల్లు తెస్తామని మోసం చేసిందని,రానున్న ఎన్నికలలో బీజేపీ ని ఓడించి మా సత్తా చటుతామని తెలిపారు.వచ్చే నెల 26 వ తేదీన నగరంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, దాని కోసం ఇప్పటికే జిల్లా, మండల కేంద్రాలలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని, రానున్న బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించేలా కేంద్ర మంత్రులపై వత్తిడి తెచ్చేలా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర లోని అన్ని జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



### తెలంగాణ యువజన సర్వీసుల శాఖ, డిసియస్ ఆధ్వర్యంలో
## నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

### జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రి గంగుల

**కరీంనగర్ మే 21 (ప్రజామంటలు):** తెలంగాణ యువతకు ఉపాధి కల్పించాలని, ఉద్యోగాలు రావాలని, మీ తల్లిదండ్రుల కళ్ళలో ఆనందం చూడాలని సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నాం అని బిసి, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ....యువత తల్లిదండ్రులపై ఆధారపడొద్దనే ధోరణి తో ముందుకు సాగాలి. ఉద్యోగాలు సాధించిన యువత మొదట జీతాలను కాదు, తమను తాము నిరూపించుకోవాలి. 1980 దశకంలో 76 శాతం మార్కులతో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేత

**కథలాపూర్ మే 21 (ప్రజామంటలు):** ఈ నెల 23 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న సిరికొండ సెకండరీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శనివారం స్కూల్ ప్రిన్సిపల్ హాల్ టికెట్లు అందజేశారు. అనంతరం విద్యార్థులకు బోర్డ్ ఎగ్జాం పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు



పరీక్షలపై ఉన్న అపోహలు తొలగించారు. ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ.... ప్రణాళిక ప్రకారం చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. హాల్ టికెట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి దొప్పల హైమవతి జలంధర్ మాట్లాడుతూ.... అంతిమ లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులు, చదివిన పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి గంగుల

**కరీంనగర్ మే 21 (ప్రజామంటలు):** కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులలో



బాగంగా పలు డివిజన్లలో బీసీ సంక్షేమ, పౌర సరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కరీంనగర్ పట్టణాన్ని సర్వంగా సుందరంగా మార్చుడానికి అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, 24 గంటల మంచినీటి సరఫరా ఉండేలా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, కోటగిరి భూమ గౌడ్, జంగిలి సాగర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు భూమికి నీరివ్వడమే ప్రభుత్వ ధ్యేయం

### - జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**వెల్గటూర్ మే 21 (ప్రజామంటలు):** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశం మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని గుల్లకోట గ్రామంలోని ఎస్.ఆర్.ఎస్.పి. డి 83 కాలువలో జలహితం కార్యక్రమంలో భాగంగా పూడికతీత కార్యక్రమన్ని ప్రారంభించి ఆనంతరం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సంధ్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రణాళికలో భాగంగా ప్రతీ గ్రామానికి అందే



కాళేశ్వర జలాలను సంపూర్ణంగా సద్వినియోగ పరుచుకుని వ్యవసాయ పంటలకు నీరందించే ఎస్.ఆర్.ఎస్.పి. కాలువలు, సబ్ కాలువలు నూటికి నూరు శాతం పునరుద్ధరించే ముఖ్య ఉద్దేశ్యమే జలహితం కార్యక్రమం అని అన్నారు. ఉపాధి హామీ కూలీల ద్వారా కాలువలలో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే చెత్త,చెదారం పిచ్చి మొక్కలు, రాళ్లను తొలగించి మెయిన్, సబ్ కాలువల స్థితిగతులు,అవసరమైన మరమ్మత్తు పనులు గుర్తించాలని సూచించారు. ప్రతీ కాలువలో సాగునీరు వృధా కాకుండా పారకం జరిగేలా ఆశయంతో రూపొందించిన కార్యక్రమం జలహితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూపరాణి, జెడ్పీటీసీ సుధారాణి ఎంపీపీ లక్ష్మి, ఎంపీటీసీ మల్లేశ్వరి పాక్స్ చైర్మన్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జగన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి, ఎండపెల్లి సర్పంచ్ జలంధర్ రెడ్డి మండల ఎస్సి సెల్ అధక్షుడు కుమార్ కో ఆప్షన్ మెంబర్ రియాజ్, ఎంపిడివో సంజీవ్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com